శ్రీ

పద్యకథామంజరి

FOR

'Comprehension text'

OF

IV V & VI Forms.



గ్రంథకర్త:

ధరణికోట వేంకటసుబ్రహ్మణ్యం, ఎం. ఏ., బి. ఇడి.,

శ్రీ

పద్యకథామంజరి

(ప్రాచీనకావ్యములనుండి సంగ్రహితము)



రచయిత:

ధరణికోట వేంకటసుబ్బయ్య, ఎం. ఏ., బి. ఇడి.,

ఆంధ్రోపన్యాసకుడు,

వేంకటగిరిరాజ కళాశాల, నెల్లూరు.

ప్రకాశకులు:

వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్,

4 మల్లికేశ్వరగుడి సందు,

ముత్యాలపేట, మద్రాసు.

వెల 1 రు.



యా దుగ్ధాపి న దుగ్ధేవ
కవిదోగ్ధృభి రన్వహమ్,
హృది న స్సన్నిధత్తాం సా
సూక్తిధేను స్సరస్వతీ.

క్రొత్తపద్యము నిచ్చి భావమును వ్రాయుము అని యడుగునట్టి ప్రశ్న స్కూలు ఫైనలు మొదలగు పి.సి., వఱకు అన్ని పరీక్షలందును చిరకాలముగ ఆంగ్ల పరీక్షాభాగమున నున్నది. ఈ ప్రశ్న [illegible] క్రొత్తపద్యముల సమన్వయించు నేర్పు విద్యార్థులందు పెంపొందించుటయే. స్వతంత్రాధ్యయన పాటవము నలవరించుట [illegible] ముఖ్య లక్ష్యము కావున, తత్సాధనముగనే యిట్టి ప్రశ్నలు [illegible] యైనను, ఈ క్రొత్త ప్రశ్న విద్యార్థులకు స్వాయత్తమై స్థిరపడు [illegible] ప్రయత్నము చేయుట నిస్సంశయము.

ఎంత మంచి [illegible]నను, ఎంత కాలమునుండి అభ్యాసమున నుండినను, ఇంత వఱకు అట్టిది మాతృభాషలకు పరీక్షలందు లేకపోవుటకు చింతపడవలసియున్నది. లేదు, లేదు, అది మాతృభాషల [illegible] నేయున్నది కావున చింతపడవలసినది లేదు! సంతోషముగా, ఈ శుభవత్సరమున మాతృభాషాభిమానులు కొందఱు [illegible] అట్టి ప్రశ్న యొకటి స్కూలు ఫైనలు పరీక్షయందు మాత్రము [illegible]. తరగతి కొలదికి దగిన క్రొత్త పద్యరూపకథ నిచ్చి [illegible] వ్రాయుమనుట కాని, ఆ కథను గురించి యిచ్చిన ప్రశ్నలకు [illegible] వ్రాయుమనుట కాని, తత్ప్రశ్న స్వరూపము. తత్ఫలితముగా [illegible] స్కూలు ఫైనలు పరీక్షకుం బోవువారికి, [illegible] పద్యార్థముల సమన్వితి నలవరించిన విద్యార్థులు స్వయముగా [illegible] యక్కఱ [illegible] ఏర్పడినది. ఆ యక్కఱ [illegible] ;
కావున [illegible] విద్యార్థులకు [illegible] కలుగును. కావున, ఆ [illegible] స్వయముగ పద్యముల [illegible], కావ్య [illegible] మున్న [illegible] ఫలము తేలదని

పోవును. తోడ్తోన పద్యకావ్యసారస్యము నాస్వాదించు నాసక్తి ప్రబలును; తుట్టతుదకు ఆంధ్రభాషలో అవారిగానున్న నన్నయతిక్కనాది మహాకవి కావ్యరత్నములు చూచుకొనుటకు మార్గము తెన్నుగ నేర్పడును. ఇదెల్ల ఆంధ్రాభ్యుదయమునకే కావున, ఇట్లు స్కూలుఫైనలువారు నాటిన యీకల్పలత విశ్వకళాపరిషత్ప్రయమానములపైని కూడ వెల్లిగా నల్లుకొని సుఫలప్రదమగుంగాక.

ఒకప్పుడు ఈపద్యకథాప్రశ్నసంపుట్ని నే ముచ్చటించగా, నొకరు, మద్విశ్వకళామిత్రాస్యతములు, తదుపాదేయత నంగీకరించుచునే, 'యథోక్తమైన కథ లుండవలదా?' అని యడ్డంకి పలికి యుండిరి. అందులకు, 'అది ఈసమప్రయత్నసాధ్యము.' అని నే నప్పుడు బదులు నుడివియుంటిని. ఇప్పుడు ప్రాచీన మహాకావ్యములనుండి పరికలితమై యథార్థరీతిని ప్రకటితమైనట్టి నా యీ "పద్యకథామంజరి" అనాటి నామాట నిజపరచునుగదా. ఇందు కథలేమి, కథాభాగములేమి, చిన్నవియు, పెద్దవియు, నంబరు—ఆకృతి క్రమ్యాదుల ఉత్తరోత్తరాధిక్యస్ఫూర్తిమెఱయ సమకూర్పంబడి యున్నవి. విద్యార్థులకు కథాంశము తెలిసికొన వలసిన లఘుటీక ఒక్కొక్కకథకుదిని చేర్పంబడి యున్నది. ప్రశ్నలు కొన్ని గ్రంథమునకు అనుబంధింపంబడి యున్నవి. అవి గ్రంథోపయోగమును హెచ్చించునని కూర్పంబడినవి.

ఈ కథలు పరికలించుపట్ల నేను కొంత స్వాతంత్ర్యము అవలంబింపక తప్పదయ్యెను. ప్రాచీనకావ్యములు నేటి మన యీ [illegible] ప్రసవికావుకదా. అందుచే యథోచితముగ కథలు తీరుటకై కొన్ని మార్పులు అందందు చేయుట అనివార్యమైనది. కథాశరీరము కుదించుటయు, అట్టిచో సంబంధము విచ్ఛిన్నము కాకుండుటకై కొన్నివాక్యములు నా[illegible] అవశ్యకమైనది. హ్రస్వీకరణార్థమొండె, సౌలభ్యార్థమొండె ఒక్కొకప్పుడు కొన్నిపదములో, పాదములో మార్చుటయుం కర్తవ్యమైనది. ఒక్కొకప్పుడు చిన్నకథలలో పెద్దపెద్దవచనములు వచ్చినప్పుడు, 'పద్యకథాకథనాభంగము' వచ్చు నేమో అను భీతినే, వానిని కుదించి—మఱి [illegible]

స్వయముగనే తేటపడుచున్నను—నక్షత్రాంకిత మొదర్పులివి. ఇట్టిమార్పులు ప్రకృతోద్దేశ్యమునకు అన్యోన్యము సంపాదింప అనివార్యముగ నొనర్పఁబడినవేయైనను, పిత్రాల్పాహసమునకు క్షంతవ్యుండ నని పెద్దల వేఁడుకొనుచున్నాఁడను.

పద్యకథాప్రవచనమును గూర్చి,— 1915 వేసవిసెలవులలో (మే 16 మొదలు జూన్ 15 వఱకు) నెల్లూరిలో తన్మండలోపాధ్యాయమహాజనసంఘముచే కొనసాగింపఁబడిన పండితోపాధ్యాయ బోధనశిక్షాసందర్భమున నా యిచ్చిన కొన్ని సూచనలను ఇటఁ బొందుపఱుచుచున్నాఁడను,—

1. ప్రథమదశలో—విద్యార్థులకు పద్యకథను ఉపాధ్యాయుఁడు చక్కఁగా చదివి వినిపింపవలెను.
2. పిమ్మట ఒక్కొక్కవిద్యార్థియుఁ తనకుఁ దాను చదువుకొని సమన్వయించుకొనఁ బూనవలెను. కథతుది నిచ్చియున్నటీక ప్రాయికముగ నందులకుఁ జాలియుండెను. చాలదనుకొన్నచో, ఒజ్జ ఇంచుక దానిని పుష్కలపఱుపవచ్చును.
3. కథ ఒజ్జ తాఁ జెప్పనురాదు; విద్యార్థిచేత చెప్పింపనురాదు. ఏలన, అట్టిచో ఒక్కొకవిద్యార్థియు ఏపాటి గ్రహించెనో తెలిసికొన వీలులేకపోవును. అందుచే, ఈ 'Comprehension test' అర్థవంతము కాకపోవును.
4. కథాసంగ్రహము వ్రాయించుటకు ముందే ప్రశ్నలకు ఉత్తరములు వ్రాయింపవలెను.
5. యథోచితముగ కొంత పద్యకథాభాగను విద్యార్థి కథాసంగ్రహరచనయందు ఉపయోగించుకొనవచ్చును. సర్వస్వాపహరణము మాత్రము పనికిరాదు.
6. ఒజ్జలు దిద్దునప్పుడు విద్యార్థులు పద్యముల నర్థముచేసికొన లేమిచే నుత్పన్నములైనతప్పులను శ్రద్ధగా నిరూపించి చూపి భావమార్గము సరిపఱుపవలెను.

7. పిమ్మట శుద్ధరూపమున సకలవిద్యార్థులచే కొన [illegible]

ఈ గ్రంథము సమకూర్చుటకు నన్నే ప్రోత్సహించినవారు, [illegible] నెల్లూరుమండల విద్యాధికారులు, S. S. L. C. బోర్డు సభ్యులు, శ్రీ ఆనం పద్మనాభరెడ్డిగారు, (బి.ఏ., ఎల్.టి). ఆంధ్రభాషయందున్న, [illegible] యందును వారికున్నయభిమానము ప్రసిద్ధము. [illegible] మున నాకు కావలసినయాలోచనా [illegible] వారలకు, శ్రీ వేంకటగిరిరాజ కళాశాలాంధ్రపండితులకు [illegible] శ్రీ [illegible] విశ్వేశ్వరశాస్త్రులవారికిని, నెల్లూరు సీ. యే. యస్. [illegible] ఆంధ్ర పండితులకు, ఉభయభాషా ప్రవీణ, శ్రీ [illegible] నారాయణశర్మ [illegible] ని. ఏతత్ప్రకటనోపకారము చేసినవారికి, మద్గురుపౌత్రులగు శ్రీ [illegible] వేంకట రాయశాస్త్రి ఎం.ఏ., గారికిని—కృతజ్ఞుఁడను.

ప్రస్తుతదేశకాలస్థితులఁబట్టి ఏతత్ప్రకటనమునకుఁ [illegible] మైనది; ఇంతకధికసుందరముగ ముద్రింప నసాధ్యమైనది. ఈ గ్రంథము ఒజ్జలయాదరమునకును విద్యార్థుల యుపయోగమునకును బాత్రమై, నా శ్రమము చరితార్థ మగుఁగాక.

"ఆపరితోషా ద్విదుషాం న సాధు మన్యే ప్రయోగవిజ్ఞానమ్."

నెల్లూరు.
పార్థివ
విజయదశమి.

ఇట్లు
విధేయుఁడు,
ధరణికోట వేంకట [illegible]

విషయసూచిక.

శ్రీరస్తు

పద్యకథామంజరి.

1 బక హంస సంవాదము.

ఉ. "ఎవ్వఁడ వీవు, కాళ్లు మొగ
మెఱ్ఱన ?" "హంసమ" ; "నెందు నుందువో ?"
"దవ్వుల మానసంబునను ;"
"దాన విశేషము లెవ్వి ? తెల్పుమా ;"
"మవ్వపుఁ 1గాంచనాబ్జములు
మౌక్తికముల్ గల వందు ;" "నత్తలో ?"
"అవ్వి యెఱుంగ ;" మన్న, నహ
హా ! యని నవ్వె బకంబు లన్నియున్.

—అజ్ఞాతమూలకము.

1. బంగారు తామరపువ్వులు.

2 బాలధి.

సీ. బాలధి యనుముని ప్రవరుండు పుత్త్రశో
కాపన్నుఁడై, ఘోర మగుతపంబుఁ
జేసి, వేల్పులవలనఁ జిరజీవిగాఁ బుత్త్రుఁ
బడసె, మేధావి నాఁ బరఁగువాని ;
వాఁడు నాయుష్యగర్వమున మునీంద్రుల
నెవ్వారి మెచ్చక, యోఁగి యొక్క

ధనుపాత్రుఁ డనుతపోధనునోర్వ గర్వించి
పలికిన, నలిగి తపస్వి వాని

ఆ. నంతకాంతికమున కరుగంగఁజేసె; గ
ర్వంబు చెట్టయెట్టివారికైనఁ;
[1]గ్రాఁచుఁ దక్షణంబ గర్వంబు; గర్వంబు
నోడిచి యున్నవాఁడ యుత్తముండు.

—అరణ్యపర్వము. III.

1. నశింపఁజేయును.

3 వ్యర్థబోధనం బనర్థకరము.

తే. కానఁ దిరుగాఁడ కోకచోటఁ గపులు గూడి
కడిఁదిచలిచేత మేనులు కడు వడంక,
రాత్రి మెఱుఁగారు [1]ఖద్యోతరాజిఁ జూచి
[2]కణఁకు గాఁబోలు నని [3]సీతు గాఁచుచుండ. ౧

క. సూచీముఖ మనువిహగం
బాచేరువ నుండి యసల మది గా దని యా
లోచన చేసి యొకకపి
కాచందము తెలియఁ జెప్పె నాదరలీలన్. ౨

క. ఈరీతిఁ బలుఁగు పిలువని
పేరఁట మే తెంచి, చెవులు బీఱువడన్ వే
సారక చెప్పఁగ, నం దొక
క్రూరప్లవగంబు పండ్లు గొఱుకుచుఁ గినుకన్. 3

(వేంకటనాథుఁడు.)

"అడుగ ఘోర కేల నొడ్డు పుదు విప్పుడు ;
వట్టినోటిలోన పుట్టె" నస్య చుం
బట్టి దాని లాతిపైం బ్రాక్కి వధియించె ;
*వ్యర్థబోధనమ్ము బనర్థకరము. ౪

—పంచతంత్రము - మిత్రభేదము.

1 మిడుంగురులుపురుగులగుంపును. 2 నిప్పు. 3 చలి.

4 వాగ్దోషము.

సీ. ఒకయూర నొకచాకి యొక్కగాడిదం దెచ్చి
దాని లావుగ మేపం దలంపు పుట్టి,
పులితోలు పైం గప్పి పొసంగ బండినచేలు
మేయ రాత్రులు దోల మేసి తిరుగం,
బులి యనుబుద్ధి నా పొలముకావలివారు
దూరంబునసుం జూచి తొలంగి పఱవం,
బైరెల్ల వృథయైనం బరికించి, యొకనాఁడు
విలుకాం డొక్కరుండు సాహసముతోడం
తే. గడంగి దూరంబునందునం గంబళంబు
గప్పికొని, వింట శర మిడి కాచియుండ,
నాఖరము వచ్చి యాతని నచటం గాంచి
వెంటిగాడిద యని చాలం 1బృథురవమున. ౧
వ. చేరం జూచి, దానికయి పొంచియుండినయతండు. ౨
క. పులి యని పొఱిబె ; నక్కట ;
బల్లుగాడిద, మెలంగుకతన బైలయ్యె ; నిఁకఁ

దొల్లఁగ భయం బేల?" అని యొక
యలఘుప్రదరమున బాపి నాసిన్నలఁ బాపెఁ. 3

—పంచతంత్రము, సంధి.

1 పెద్దధ్వనితో. 2 పెద్దబాణముతో.

5 భేరీ జంబుకముల కథ.

తే. ఏపుగు నాఁకటిపెల్లున నిందు నందు
నడవిఁ జరియించి, యాహార మబ్బకునికి
నలసి, యొకజంబుకంబు భాగ్యమునఁ గాంచెఁ
గలహ మొనరించి పోయిన [1]కదనభూమి.

వ. అందుఁ బడియున్న బహుప్రాణికళేబరములఁ గౌతుకముతోఁ
గనుచుండ గుండె లవియు నొకమహాధ్వని యుప్పతిల్లుడు, అ.

సీ. అమ్మహాధ్వని విని యత్యంతభయముతో
[2]మృగధూర్త మట్టిట్టు మెదల వెఱచి,
కను మూసి తెఱచి, 'కెక్కడఁ జావు' నని యుక్కి
శోకించి, కను విచ్చి చూచునంత,
ధారుణిఁ బడియున్న భేరీముఖంబునఁ
దరుశాఖ గాలిచేఁ దాఁకుచుండఁ
బొడగని తనలోనఁ బొడమినభయము నుల్లుఁ
బోయిన, నాభేరి డాయ నచ్చి,

తే. "అప్పు డిది గాన నేనిక యధికభీతిఁ
బాఱిపోవఁగఁ జూచితిఁ బట్టు విడిచి;

సుముఖి యై భాగ్యదేవత చూపె నాకు;"
అనుచు నానక్క యాత్మ నిట్లని తలంచె. 3

తే. "ఇది మహాభోగ్య మిచ్చుట కాదె నాకు;
నిప్పుడే దీని 3త్రవ్వుకొని వచ్చి ప్రాత మెలర్ప,
వలయు మాంసంబు భక్షింపవచ్చు:" ననుచు
నేచి యా భేరి త్రవ్వి యం దేమి లేక. ౪

*క. "ఔరా! యంతస్సారవి
దూరములయాడంబరంబు! దుర్బుద్ధిచే నీ
భేరి వృథా త్రవ్వితి" నని
4ఫేరవము నిరాశ నరిగె విపినాంతమునకా. ౫

—పంచతంత్రము - మిత్రభేదము.

1 దొడ్డభూమి, 2 నక్క, 3 చీల్చుకొని, 4 నక్క.

౬ లోభి నక్క.

సీ. విజయపుర ప్రాంత విపినాంతరమునకు
బోయ యొక్కరుఁడు వేటకై యేగి, యచట
వనవరాహంబుఁ గనుఁగొని, 1వల్మీక మెక్కి భ
ల్లమునఁ దుండము గ్రుచ్చి సమయఁజేసె;
వానియెక్కినపుట్టలోను కాల్పడి భుజం
గం బొక్కఁ డాతుని గఱచె నంత;
వాఁడును మొల నున్న వాఁడికఠారంబు
గొని దాని వధియించి, కూలి 2యీల్గె;

గీ. నచటికి కొక్కనక్క యరుదెంచి ముదమంది,
"యేనుఁ గాలునెలలు, మానవుండు
సప్తవాసరములు, సర్ప మేకదినంబుఁ,
బోవుఁబొమ్ము నాకు భుక్తి" కనుచు. ౧

క. "నేఁటి కివి గంటి వెట్టఁగ
నేఁటికి ? నీబోయ వింట నిడ్డనరము లీ
పూఁటఁ గడపఁ జాలవె ? యొక
నాఁటం బ్రాణంబు నను నె నవసినమాత్రన్ ?" ౨
(కేయూరబాహు ౹౹౹).

వ. అని తలంచి,

ఉ. గ్రక్కునఁ జేరి నక్క శతమ
కంబునఁ జచ్చినబోయయొద్ద, ము
న్నెక్కిడి యున్న వింటి4గుణ
మిమ్ముగఁ దాఁ గొఱుకంగ,దానికొ
మ్మకక్కునఁ దాఁకి తీవ్రముగ
నవ్వాల వెళ్ళినఁ, గూలెఁ ; గావునన్
ఒక్కలి లోభి యానతఁడు
మీఁదటికార్యముఁ గాన నేర్చునే ? 3
—పంచతంత్రము.

1 పుట్ట. 2 చచ్చెను. 3 కోరికతో. 4 అల్లెత్రాడు. 5 బొమ్ము.

7 అమృతమాలసింహ నొ విషంబు.

సీ. ఆలస్యమును సనహాయత్వమును నొప్పు ;
వసి లేని 1పతి సుఖియై చరించు ;—

మునుపొక్క 2లొట్టెనుఁ గనితరసాధ్యత
పంబు సేయఁగ మెచ్చి బ్రహ్మ వచ్చి,
"యర్థించినది యేమి?" యనిన, నాలొట్టెనుఁ
"[illegible]ప్ప నా మెడ శతయోజనప్ర
మాణం బగుట కోర్కె, వాణీశ!" నావుఁడు,
నట్లగుంగా;" కని యతఁడు సనియె ;

తే. నదియు వరగర్వమున సహాయంబునొల్ల
కలసభావంబుతో నుండి, వలచి యొక్క
నాఁడు దనయట్టు సాఁచి కాననములోన
3దీనుకొని మేయఁ గాఁ బెనువాన వచ్చె. ౧

క. వచ్చినఁ, దన మెడ సాఁగిన
యచ్చటి గుహలోన 4నుత్తమాంగం బిడి, తా
నిచ్చమెయి నిదురపోవఁగ ;
విచ్చలవిడి నొక్కనక్క వెలఁదియుఁ [illegible]. ౨

*ఉ. ఆ గుహ సొచ్చి, మిక్కుటపు
టాఁకలి బాధకు నోర్వలేక, వే
వేగను లొట్టిపుత్తుకను
వేడ్క మెయిన్ గబళించి, నెత్తురుల్
ద్రాగుచుఁ, గండలన్ దినుచుఁ,
గ్రాలుచు, మేల్కొని లొట్టి ప్రక్కకున్
లాగి పొరల్చి కంఠమును,

5[illegible]

5

వ. ఆ మృగధూర్తదంపతులు దానికంఠనరంబులు తెగఁ గొఱికె; నలసత్వంబున నుష్ట్రంబు నిర్గతప్రాణం బయ్యెను. ౪

—శాంతిపర్వము III.

1 రాజు. 2 ఒంటె. 3 హాయిగా. 4 తల. 5 అధిక్షేపోక్తులు.

8 సోమశర్మ జనకుఁడు.

సీ. పరగ విద్యాభ్యాసపరుఁ డొక్కవిప్రుఁడు
తనియ [1]మహాలయంబున భుజించి
చనుదేర, నొండొక [2]సదనంబువిప్రుండు
పితరులకై పేలపిండి యిడినఁ
గైకొని, తా నొక్కఘటము సంపాదించి
పొందుగా నాసక్తు వందుఁ బోసి,
చేతి కందెడునట్టి చేరువ నాకుంభ
మమరంగఁ బ్రీతుఁడై యచటఁ బెట్టి,

గీ. సమధురోత్కృష్టభోజనోత్సవముకతన
నతఁడు సుఖసుప్తి నొందెడు నవసరమున,
నంతకంతకు దట్టమై యలమఁబడిన
గురుమనోరథ మంతయుఁ గోరుచుండి. ౧

(నారాయణ కవి)

వ. ఇట్లని తలపోయం బొడంగె. ౨

సీ. [3]అదన నీసక్తు వమ్మెద ; నమ్మి యొకమేఁక
గొనియెద ; గొనకొని కొనిన మంద

నేఁటేఁట నొక కొంటి నీనెడు నవియును;
　　　నవియు వానికిఁ బుట్టినవియు నీన
బహువత్సరములకు బహుసహస్రంబు లై
　　　నెగడెను; వాని నన్నింటి నమ్మి,
సంతరించెద ధేనుశత; మది పెట్టిన
　　　కోడెలధనముచేఁ గొనినచేల
గీ. విరివిగాఁ బైరు విత్తింతు; వేళ్లఁ గోలుచు
గాఁగ క్షేమాముకసస్యము ల్గడు ఫలించుఁ:
బంటకొలు చమ్మి కూర్తు నపారధనము;
ధనికుఁ డని నాకు నొకఁ డిచ్చుఁ దనకుమారి. ౩

(వేంకటనాథుఁడు.)

వ. దానిని జేపట్టి పెద్దకాలము సంతతి లేకయుండె, ౪
గీ. పెక్కునోములు నోమంగ భీకహారిణ
నేత్ర గర్భంబు ధరియించి పుత్త్రుఁ గాంచె
వాఁడు నత్యంతసుకుమార వైభవమునఁ
జేసు సోమశర్మ యనంగఁ బెరుఁగుచుండె. ౫
చ. "పని 6తమకంబునఁ గృహిణి,
　　　బాలకు నెత్తక యుండు టెట్లు నీ?"
వని 7భ్రుకుటీవికారవద
　　　నాంబుజుఁ డై వసుధామరుండు తాఁ
దనకరమందు నున్నఘన
　　　దండముతో సతి నేయఁ, బిండి పె

ట్టిన కలశంబు భగ్నమగు
డుం, దెలివొందె యనంతరంబునఁ:

వ. ఇట్లు తనమనోరాజ్యంబు మిథ్య యగుటయు, సంపాదించిన పిండి నేలపా లగుటయుఁ దలంచుకొని చింతాక్రాంతుం డై యూరకుండెను.

—పంచతంత్రము - అసంప్రేక్ష్యకారిత్వము.

1 మహాలయపర్వదినమునఁ బెట్టుశ్రాద్ధమున. 2 ఇంకొకయింటి బ్రాహ్మణుఁడు. 3 యుక్తసమయమున. 4 ధాన్యము. 5 నాయొక్క. 6 త్వరచే. 7 బొమముడిచే.

9 సింహగార్ధభములకథ.

సీ. కలఁడు గ్రవనములోపల నొక్క మృగరాజు ;
గోమాయు వతనికిఁ గూర్పు భృత్యుఁ
డై పంపుచేయంగ, నమ్మృగేంద్రుఁడు జంబు
కముఁజూచి పలికె దైన్యము దలిర్ప,
"యనఘ, మహోదరవ్యాధి నాతనువున
నొదవి యంతంతకు ముదురఁ జొచ్చె;
నసుగుణంబగు మందు లరసి సేవింపక
యూరకుండిన, మీఁద నొప్పకుండు ;
తే. గార్ధభము గుండె చెవులును గలిగెనేని,
యాపథంబున నది గూర్చి యారగించి
మచ్ఛరీరంబు రోగంబు మాన్పికొందుఁ ;
గానఁ గొనిరమ్ము ఖరము నాకడకు వేగ"

చ. అనిన, మహాప్రసాదమని
యామృగధూర్తము పోయి రోయుచుం
జని, నగరోపకంఠమునఁ
జాకలవాని కృశాంగ గార్దభం
బును బొడగాంచి స ద్వినయ
పూర్వముగా మృదుభాషణంబులన్
గనికరమొప్పఁ బల్కి యధి
కంబగు నేర్పున నాకుణంబునన్. ౨

వ. ఎలయించి తెచ్చియిచ్చిన మృగనాథుండు, ౩

గీ. ఉఱికి గార్దభంబు నుగ్రదంష్ట్రలు గల
ముఖమునం దుదగ్ర నఖములందు
నొత్తిపట్టి నపుడ యసువుఁపోయినదానిఁ
జూపి జంబుకంబుఁ జూచి పలికె. ౪

గీ. "దినముఖోచితకర్మంబు దీర్చి వచ్చి
యనుభవించెద నందాఁక నరసియుండు
మనుచు సింగంబు నదికిఁడా నరుగఁ జూచి
జంబుకంబు తలంచె మనంబులోన,— ౫

సీ. "దివ్యౌషధం బని తెప్పించి మృగరాజు
నన్నుఁ గావలి పెట్టి నదికేఁ బోనొ ;
నీవెందు మృగపతి కేఁ పోవఁగనిత్తు ?
గ్రక్కున నటఁ దిండు రాక మున్నె

భక్షించి నా మేనఁ బరఁగు రోగము లెల్ల
హరియింతు ననుచు మహాభిలాష
మొదవ గార్దభకర్ణ హృదయంబులప్పుడ
తోడఁబడి తిని మూతి తుడిచికొనుచు,
తే. నంత హరివచ్చి, "యీ గార్దభావయవము
లెక్కడికిఁబోయె నిపు?" డన్న, నెఱుఁగనట్లు,
"మూర్ఖచిత్తున కెందైన మొదలఁగలవె
హృదయకర్ణంబు? లది చూడ కెఱుఁగ కంటి. ౬
వ. కావున నీ గార్దభంబునకు హృదయకర్ణంబులు లే;" వనిన
నట్లకాఁబోలు నని యామృగేంద్రుం డూరకుండె. ౭

—పంచతంత్రము, లబ్ధనాశము.

10 కపటవ్యాఘ్రము.

క. నర్మద దరి నిజహింసా
కర్మం బొరు లెఱుఁగకుండఁ గాఁపురముండున్
ధర్మమునఁ జరించు కపట
ధార్మిక మొక్కపులి యొక్కతరుకుంజమునన్. ౧
*ఆ. అడవిమృగము లెల్ల [1]నప్పుండరీక ధ
ర్మప్రవృత్తి సూచి, "రాజవగుము
మా," కటంచు వేఁడ, "నాకు హింసాధర్మ
దండనంపుసరణి తగదు గాన ; ౨
*క. న్యాయాన్యాయ వివేచన
సేయుచుఁ దగినట్టిరీతి శిక్షించెద;" నాన్

శ్రేయం బని సంతసమ్మున
వాయడవి మెకంబు లన్ని యది యొప్పుకొనన్, ౩

క. ఒక్కయెడం, దమలో న్గొక
బొక్కకు 1వాదడిచి శశకముఁ గపింజలముం
గ్రక్కునఁ బిలతెంచి పులికి
మ్రొక్కుచు నిజవాద మిరువురుం జెప్పుటయున్, ౪

వ. ఆ వ్యాఘ్రంబు వానితోడ, ౫

తే. "ముదిసినారము, కానము మున్నువోలె ;
శ్రవణముల దూరమును వినుశక్తి లేదు ;
కదియఁ జనుదెంచి చెప్పుఁడు కార్య;" మనుఁడు
నవియుఁ దేకువ మాలి డాయంగ నడువ; ౬

క. ముందటి 3కాళ్ళం గొని యా
కుందేలుం 4గైదుఁ బట్టుకొని గొంతుక సం
దంద గఱచి భక్షించి య
తండ్ర ప్రీతిఁ బులి శౌర్యతత మై యుండెన్. ౭

—కేయూరబాహు II.

1 అపులియొక్క. 2 వాదాడి. 3 కాళ్లతోఁబట్టి. 4 కౌజు; కపింజలము.

11 కుక్కుర నీచత్వము.

సీ. విను మొక్కయితిహాస,—మనుపమం బగుతపం
బునఁ బేర్చువాఁ డొక్కమునివరేణ్యు
నాశ్రమంబునఁ దద్దయోవిశేషంబున
నఖిలజంతువులును నచట నచట

వసియించి సుఖముండు; వానిలో నొక్క [1]కు
ర్కురి మెప్పు భక్తిమైఁ గొలిచి తిరుగు;
నమ్ముని మెలఁగిన యచట నెల్లనుఁ దాను
వర్తింప, నొక [2]దుష్ట వైరమెత్తి

తే. కఱవ వచ్చిన నమ్మునికడకుఁ బాఱు
తెంచె; నాకుక్క నాతఁడు దీప్తరూప
మైన దుష్టఁగాఁ జేసిన, నది గడంగి
కలిమ, భయమంది పాఱె ను క్కవియు దుష్ట.

సీ. అట్లు బెబ్బులి వచ్చి యడరినఁ, బెబ్బులిఁ
గాఁ జేసి గెలిపించెఁ గరుణ మెఱయ;
నొకమత్తకరిఁ జూచి యోటమై నొదిఁగిన,
నుద్ధతకరిఁ జేసి యొసఁగె జయము;
సింహంబు వెస భీతిఁ జెంది పార్తెంచిన,
ఘనసింహముగఁ జేసి గర్వ మిచ్చె;
శరభంబుధాటికిఁ [3]జకిత మైన, నుదగ్ర
శరభంబుఁ జేసి యుత్సాహిఁ జేసె;

తే. నిట్లు దివసక్రమంబున నెక్కుడైన
[4]"సత్త్వమును జేయఁగాఁ, గుక్క శరభభావ
మండితం బయి తిరుగుచునుండి, పూర్వ
వాసనాసీచ మగుమనోవర్తనమున,

వ. ఇట్లని విచారించె,—

చ. ¹ననుఁ గని యొండుసత్త్వము మ
నంబున బెగ్గిలి పాఱునప్పు డి
మ్మునివర్యు, డిట్లపోలెఁ ²కృప
⁵మెక్కుల మై, శరభంబుగాఁగఁ జే
యునొ తగఁ దాని? నట్లయిన
నుద్ధతి నాకుఁ జరింప లేదు; ³గా
వున నితని⁴ వధింతు ⁶వెర
వున బలముఁ సరి నుల్లసిల్లఁగన్". ౪

తే. అనువిచారంబు దివ్యబోధాఢ్యుఁ డైన
యమ్మునీశ్వరుఁ డెఱిఁగి, "యీయధమజాతి
యున్నతస్థితి యెఱుఁగునే? మున్నపోలెఁ
గుక్క యయి యుండుఁగా;" కన్నఁ, గుక్క యయ్యె. ౫

—శాంతిపర్వము, III.

1 కుక్క. 2 చిఱుతపులి. 3 భయపడినదే కాఁగా. 4 మృగము. 5 అప్రతిహతము (మిక్కుట మని భావము). 6 ఉపాయము.

12 శీల ప్రాభవము.

క. దనుజవిభుఁడు ప్రహ్లాదుం
¹డనిమిషపతి రాజ్యలక్ష్మి యతులితశీలం
బునఁ గొని త్రైలోక్యంబును
దనకు వశగతంబు సేసె ధర్మం బలరన్. ౧

వ. బృహస్పతి భార్గవులయుపదేశంబున దేవేంద్రుఁడు బ్రాహ్మణ
రూపంబుగఁ బ్రహ్లాదునికి శిష్యవిధు లొనర్చుచుండి, ఒకనాఁ.

డతండు ప్రసన్నుం డై తనకుఁ ద్రైలోక్యరాజ్యంబు సంప్రాప్తం బైనశీలకారణంబు దెలియం జెప్పిన, ౨

క. "ఘనమగు నీశీలము, నా
కనఘా, దయ నొసఁగవే; మహాత్ములఁ దగఁ జెం
దినవారు బ్రదుక వలదే?"
యని దీనత దోఁప ననిమిషాధిపుఁ డడిగెన్. 3

క. విని ప్రహ్లాదుఁడు కృప దన
మనమునఁ గదురంగ, 'విప్రమాత్రుఁడు గాఁడీ
తని భంగిఁ జూడ," ననువెఱ
పును బుట్టఁగ, నిచ్చె శీలముం బెంపెసఁగన్. ౪

తే. పడసి యింద్రుండు శీలసంపన్నుఁ డగుచుఁ
జనియెఁ; దదనంతరంబ యద్దనుజవరుని
తనువునందుండి ²తేజిష్ఠతనువిలాసుఁ
డైనపురుషుండు వెడలిన, నతఁడు సూచి, ౫

వ. "నీ వెవ్వండ?" వన, నప్పురుషుం, "డేను శీలంబ, నీ విచ్చిన యవ్విప్రుపాల వసియింపం జనియెద;" నని పోయెం; దదనంతరంబ క్రమంబునం దేజోమయరూపంబుల నలువురు నిజదేహంబున నుండి నిర్గమింప నద్దానవేశ్వరుం డడుగుడు; ౬

క. ఉత్తమధర్మము, సత్యము,
వృత్తంబు, బలంబు నగుట వినఁబడెఁ; ³బడిఁ, దద
చ్చిత్తము విషాద మంద, మ
హత్తరమూర్తి యొకవారిజానన వెడలెన్. ౭

క. వెడలిన, "నీ వెవ్వత ?" వని
యడిగిన నాతనికి నిట్టులను దీనత న
ప్పడఁతి, "సిరి నేను ; బలి మె
క్కడకు నరుగు, నందుఁ బోవఁ గడఁగి వెడలితిఁ ;" ౮

చ. అనిన భయంబు నొంది యతఁ
డాసతితోఁ, "బరమేశ్వరీ, మహా
వినయమతిఁ 4ననుం గొలిచె
విప్రవరుం ; డతఁ డెవ్వఁ ?" డన్న, న
వ్వనిత, "సురాధినాథుఁడు, భవ
ద్ఘనరాజ్యవిభూతి యంతయుం
గొనుటకు నిన్నుఁ జెందె ; నిటు
గోల్పడి తీవును నీదుశీలముఁ. ౯

వ. వినుము చెప్పెద. శీలంబున ధర్మంబు వెలయు ; ధర్మంబున సత్యంబు దొరకొను ; సత్యంబున వృత్తంబు పొప్పడు ; వృత్తంబున బలంబు వాటిల్లు ; బలంబున నేను గలుగుదుం ; గావున సమస్తంబునకు మూలంబు శీలం;" బని చెప్పి సిరి పురందరుపాలికి ధర్మాదులతోడఁ గూడం జనియె. ౧౦

—శాంతిపర్వము III.

1 ఇంద్రుఁడు. 2 అత్యంతతేజముగల. 3 వెంబడి. 4 నన్ను.

13 చోరరాక్షసుల కథ.

చ. ఘనవిభునగ్రహారమునఁ
గర్మవిదుం డొకబ్రాహ్మణుండు పా

వనచరితుండు గోవులఁ బ్ర
వర్ధన మొందఁగ రెంటి మేపఁగాఁ,
గనుఁగొని తాఁ బ్రమోదమునఁ
గైకొనఁగాఁ దఱి వేచి యుండు [1]ము
[2]చ్చునిశము ; నొక్కనాఁ డొకమ
హానిశి నొక్కఁడుఁ బోవుచుండఁగన్,
గీ. [3] మొగులు సన్నపుఁజినుకుతో ముసురుకొనుట,
మీఁదఁ జీఁకటి దట్టమై మెండుకొనుట
మనుజరహితమును నిశామధ్య మగుటఁ
బొదలుమనమున నాదొంగ పోయి పోయి
సీ. ఎదురుగా నొక్కరుఁ డేఁగుదెంచిన, వానిఁ
దరలక చోరుండు దాఁకి బెదరి ;
"యెవ్వండ ?" వనుటయు, "నే బ్రహ్మరాక్షసుఁ
డను ; నన్నుఁ దాఁకినఘనుఁడ వైన
నీ వెవ్వఁ ?" డనుటయు, "నే ముచ్చుఁ, బో ;" మ్మన,
"నింత ప్రొద్దెచ్చటి కేఁగె ?" దనిన,
"యీపురిలోన మహీసురోత్తము ధేను
వులు రెండు మంచివి గలుగఁ జూచి,
గీ. యపహరించుకొఱకు నరిగెద నే ;" నన్న,
"నేను నతనిఁ బట్టి నిపుడు వత్తు,
ర ;" మ్మటంచుఁ గదలి బ్రహ్మరాక్షసుఁడును
నతఁడు నంతఁ గూడి యతనిగృహము,

వ. కదియం బోయి యమ్మహీదేవు గృహద్వారంబునొద్ద నిలిచి
చోరునిం జూచి బ్రహ్మరాక్షసుం డిట్లనియె, ౪

గీ. "ఏను మున్ను వోయి యీయింటివిప్రునిఁ
బట్టఁ భుక్తి నాకుఁ బెట్టఁ జూచి
పిదప నీవు గదిసి మొదవులఁ దోలుకొ ;"
మ్మనిన నతనిమాట కాగ్రహించి, ౫

వ. చోరుం డిట్లనియె, ౬

ఆ. "తొలుత నీవు విప్రుఁ దెలిపిన, మఱి నాకుఁ
బట్ట నెట్టు వచ్చుఁ బశుయుగంబు ?
వారు నతనిఁబోరుగువారును మేల్కొన్నఁ,
బాఱ వలసియుండుఁ బసుల విడిచి ; ౭

క. చోరుఁబడి గోయుగముం గొని
సరగున నే నూరు వెడలి చనునంతట భూ
సురు నీవు పట్టు;" మనుటయు,
నరుణాక్షులు మెఱయ నతఁడు నాతని కనియెన్. ౮

క. "పసుల మును నీవు దోలిన
ముసరిననెవ్వగల నతఁడు *ముచ్చిరుచుండన్,
బస లేదు నాకుఁ బట్టఁగ ;
వెస నే మున్నరుగ నీవు వెనుచను;" మనియెన్. ౯

వ. ఇట్లియ్యిరువురు నవ్వేఱెలుంగునఁ గలహించుచుండ నక్కల
కలంబులను విని బ్రాహ్మణుండు మేల్కొనియె; నప్పు డతనికి
విశ్వాసంబుఁ బుట్టింపఁ దలంచి, ౧౦

ఉత్సాహ. "వెస నితండు నిన్నుఁ బట్ట వేచి వచ్చె బ్రహ్మరా
క్షసుఁ;"డ టంచుఁ జోరుఁ డనినఁ [6]గనలి, "నీపశుద్వయం
బెసఁగు వేడ్క వీఁడు వేగ నిపుడు వోల వచ్చె సా
హసికవర్యుఁ డితఁడు దొంగ;" యంచు రాక్షసుం డనెన్. ౧౧

తే. విని మహీసురవర్యుండు వితతమంత్ర
బలమునను బ్రహ్మరాక్షసుః బాఱఁదోలె
నంత, నటమున్న చోరుండు నరిగెఁ; గానఁ
బోసఁగ నహితులు దమలోనఁ బోర మేలు. ౧౨

—పంచతంత్రము, సంధి.

1 దొంగ, 2 అనిశము=ఎల్లప్పుడు. 3 మబ్బు. 4 దుఃఖించుచుం డఁగా. 5 పెద్దగొంతుతో. 6 కోపించి.

14 దీర్ఘదర్శిముఖ్యుల కథ.

వ. దీర్ఘదర్శియుఁ బ్రాప్తకాలజ్ఞుండును దీర్ఘసూత్రుండును నను మత్స్యత్రయంబులు దూఁడు జలచరబహుళం బగు నొక్కయేటి మడువునఁ దమలోనఁ బొందు గలిగి యుండు; వేసవి సొచ్చిన దీర్ఘదర్శి దక్కటి రెంటినిం గూడం బిలిచి,— ౧

క. "మడు వింకఁగఁబాఱెడు; నీ
[1]రెడ త్రెవ్వెన, నొండుసోటి కేఁగఁగ రా; దె
ప్పుడు నింకనినీళ్లు గల
మడువునకుం బోవ వలదె మన కిట్టియెడన్?" ౨

తే. అనినఁ బ్రాప్తకాలజ్ఞుఁ డి ట్లనియె, "నేది
ప్రాప్తమయ్యె, నక్కార్యంబుభంగి నెఱిఁగి

యప్పటికిఁ దగినట్లు సేయఁగ వలయు
మానితోపాయవృత్తి, నేమఱుట లేక." 3

వ. అనిన నయ్యిరువురెఱుంగుఁ పలుకులు విని దీర్ఘసూత్రుం డి
ట్లనియె, ४

క. [2]"జడనిధిచందంబున ని
ష్ఠుడు వొప్పఁగ, నిప్పు డేమి మూఁడిన దిమ్మై
[3]నడిచిపడ ? రిత్తనెవ్వగ
లుడుగుఁడు, మఱి చూచుకొంద మొయ్యనఁ [4]; "

క. అనుటయు, "నిది [5]కర్జము గా;"
దని పల్కుచు దీర్ఘదర్శి యంబు[6]స్రోతో
జని తాభయ మగుపథమునఁ
జని చొచ్చెం బెద్దమడువు సమ్మదలీలన్. ౬

వ. తక్కిన రెండును నంద నిలిచె. కొన్ని దినంబులకు మడుఁ
గింకఁబాఱె జాలరులు వచ్చి [7]యొత్తెల పైచి మత్స్యంబులఁ
బట్టి సమకట్టినఁ, బ్రాప్తకాలజ్ఞుండు,— ౭

క. "ఇం దొకత్రాడు గఱచి యే
నొందంగా గ్రుచ్చినట్ల యుండెద ; వీ రీ
క్రిందుకొనుట మానంగ న
మందత నది యెడల విడిచి మడువు దఱిసెదన్." ౮

వ. అని యట్లు చేసి తప్పించికొనియెను; మఱి, ౯

క. పుట్టినబడి దీర్ఘసూత్రుం
డి ట్టట్టరుగఁగ నుపాయ మేది, యొకనిచేఁ

బట్టువడెఁ, దనదు డెందము
పట్టు వదలి చకితవికలభావేంద్రియుఁడై ౧౧

—శాంతిపర్వము, 3 ఆశ్వా.

'దీర్ఘదర్శి' చాల ముందు చూపుగలవాఁడు. 'ప్రాప్తకాలజ్ఞుఁడు'— అప్పటికాలమెఱిఁగినవాఁడు; 'దీర్ఘసూత్రుఁడు'=ఆలసుఁడు. వీరలకు క్రమముగా అనాగతవిధాత, ప్రత్యుత్పన్నమతి, యద్భవిష్యుఁడు అని నామాంతరములు 1 విచ్ఛిన్నమైనచో. 2 సముద్రము. 3 త్వరపడి. 4 వలసినప్పుడు. 5 కార్యము. 6 ప్రవాహము. 7 చేపలఁబట్టెడియడ్డువల.

15 రంతిదేవుని చరిత్రము.

సీ. రంతిదేవుం డనురాజోత్తముఁడు మహా
దాతృత్వకీర్తితోఁ దనరుచుండు;
నారాజు దనసంచితార్థంబు లన్నియు
నెడపక దీనుల కిచ్చి యిచ్చి,
సకుటుంబుఁడై ధైర్యసంయుతుండై పేద
యై కూడు నీరు లేక ధమవృత్తి
నెం దేని నలువదియెనిమిదిదివసముల్
చరియింప, నొక 1దివసంబు రేపు

ఆ. నెయ్యి, పాయసంబు నీరును గలిగిన,
బహుకుటుంబ భారభయముతోడ
నలసి, 2నీరుపట్టు నాఁకలియును మిక్కి-
లొందఁ జూచి కుడువ నుత్సహించె. ౧

వ. అయ్యవసరంబున, ౨

సీ. అతిథి భూసురుఁ డొక్కఁ డాహార మడిగినఁ
గడపక ప్రియముతో గారవించి,
"హరి సమర్పణ;" మంచు నన్నంబులో సగ
మిచ్చిన, భుజియించి యేఁగె నతఁడు;
డంతలో నొకశూద్రుఁ డశనార్థి యై వచ్చి
ప్రాడసూప లేదనఁ బోక, తనకు
నున్న యన్నములోన నొకభాగ మిచ్చిన,
సంతుష్టుఁ డై వాఁడు సనిన వెనుకఁ,
ఆ. కుక్క [3]గమియుఁ దాను నొక్కఁ డేతేర నా
యన్న శేష మిచ్చి, [4]సన్నయుంబు
లాడి మ్రొక్కి పంప, నొకఁడక చండాలుఁ
డొక్కఁ డరుగుదెంచి, చక్క నిలిచి, ౩
క. "హీనుఁడఁ, జండాలుండను;
మానవకులనాథ, దప్పి మానద; యవలం
బో నేర; నీకుఁ జిక్కిన
పానీయము నాకుఁ బోసి పంపంగదవే." ౪
వ. అనిన వానిదీనాలాపంబులకుఁ గరుణించి. ౫
ఉ. "అన్నము లేదు; కొన్ని మధు
రాంబువు లున్నవి, త్రావు మన్న; ర
వన్న; శరీరధారులకు
నాపద వచ్చిన, వారి యాపదల్

గ్రన్నన మాన్చి వారికి సు
ఖంబులు సేయుట కన్న నొండు మే
లున్న దె? నాకు దిక్కు పురు
షోత్తముఁ డొక్కఁడె సుమ్ము, 5పుల్కసా." ౬

*క. అని కనికర మిగురొత్తఁగఁ
దన కున్న జలంబుఁ బోసెఁ దత్పాత్రమునక్
వనజాసనాదు లచ్చటఁ
గనుపట్టి నృపాలు కిడఁగఁ 6కైవల్యంబున్. ౭

—భాగవతము IX.

1 (ఒక) నాఁటి యుందయము. 2 దప్పి. 3 గుంపు. 4 మంచి నీతులు 5 చండాలుఁడా. 6 మోక్షము.

16 శంఖలిఖితోపాఖ్యానము.

క. మునుశంఖుండును లిఖితుం
డన నిరువురు విప్రవర్యు లన్నయుఁ, దమ్ముం
డును గలరు బాహుదాతీ
రనివాసులు ధర్మతత్పరమనోవృత్తుల్. ౧

సీ. వారి యాశ్రమముల భూరిపుష్పఫలాభి
వృద్ధి నొప్పారెడి వివిధభూరు
హంబులు గల; వొకయపుడు శంఖుండు గృ
హమ్మున లేకుండ, ననుజుఁ డచటి
కరిగి యం దొకమ్రాన 1వారఁ బండినపండ్లు
గని వేడ్కమైఁ గోసికొని తినంగ,

నయ్యన్న దే తెంచి, "మనుజ, యీఫలము లె
క్కడివి? చెప్పు;" నావుడు వినీతుఁ
తే. బ్రణతుఁడై, "యిచ్చటివి;" యని పలికె లిఖితుఁ;
డాతఁ, "డనుమతి లేక కోయంగఁ దగునె?
[2]ముచ్చిమియ కాదె యది? పాప మచ్చుపడియె;
నృపతిచే దండితుండవై [3]నీఁగి కొనుము." ౨

*మ. అన, సుద్యుమ్నసమాఖ్య నొప్పునృపు ధ
ర్మాత్ముఁ బడిఁ జేరి, "యో
మనుజేంద్రా, గురునాజ్ఞ లేక ఫలముల్
మందుండనై గోసి నేఁ
డిని ముచ్చైతిని; యుక్తదండవిధిచే
నిర్ముక్తపాపాత్ముఁ గాఁ
గ ననుం జేసి, [4]కృతాంతదండన విమో
క్షశ్రీయుతుం జేయవే." ౩

వ. అని లిఖితుండు పలుమఱు వేఁడుకొనఁగా, ౪

*తే ధర్మ [5]వైకల్యపాపంబు దన్నుఁ బొరయ
కుండ నిశ్చయ మొనరించి, దండనిపుణుఁ
డైన యారాజు లిఖితుని హస్తయుగ్మ
[6]కర్తనంబున దండితుఁగా నొనర్చె. ౫

వ. అంత లిఖితుండు రాజును దీవించి మగిడి చని శంఖునిం గని నికృత్తంబులైనహస్తంబులు సూపి, "సమ్యగను భూతదంగి.

డుండ నైతి;" నని నాతండు ప్రీతుం డై చెంగటినదిం గ్రుంకి
ర మ్మనిన, ౬

తే. బాహుదానదియం 7దవగాహనంబు
సేయఁ బ్రభవించె నాతనిచేతు లపుడ!
విస్మయం బంది యతఁడు వేవేగ వచ్చి
నన్న పాలికి, నతఁడుః బ్రహృష్ట మొంద ౭

శాంతిపర్వము I.

1 పూర్తిగ. 2 దొంగతనమే. 3 నివృత్తిచేసికొనుము. 4 యమదండన. 5 విచ్ఛేదమువలని. 6 కత్తిరించుటచే. 7 స్నానము.

17 రిత్తచలము.

క. ధరణిపయి లాటనరపతి
పురిఁ దేనియ నమ్ముకొఱకు బోయలపల్లెం
జరియించుచుండువాఁ డొక
పురుషుం డది యొక్కకలశమునఁ గొని కడఁకన్, ౧

వ. అరిగి యానగరంబున నొకసన్నపు వీథియందు, ౨

ఉ. తేనియకుండ మోచికొని
దిక్కులు నాలుగు 1బిక్కచూడ్కి నే
దేనియుఁ జూచుకొంచు, నొక
2యేనిక కట్టెదుటన్ మదాంధమై
రా నచటం దొలంగెడుపు
రంబుజనంబును జూచి భీతుఁడై

దానును సుత్తరించుచుఁ బ
దంబులు తొట్రుపడంగఁ బాఱుచున్. 3

తే. వడఁకుఁగొని నిలవఁదొక్కనియడు గొంకింత
జాఱి 3మొగ్గతిలంబడఁ బాఱుటయును
నిండి మోఁపునఁ దాల్చినకుండ తొలఁక
యొలికె మధుబిందు వొకకొంత యుర్విమీఁద.

సీ. ఆ తేనెబొట్టున కచట నీఁగలు ముసి
రిన, వానిఁ బట్టంగ నని కడంకఁ
జేరె నచ్చటి 4చెలఁది; యా చెలఁది మ్రిం
గెను బల్లి; యొకపిల్లి దినియె దాని;
ఆ పిల్లిఁ గఱచె రాజాధీనమగు వేఁట
కుక్క యొక్కటి; దానిఁ గోపమడరఁ
బొడిచె బిడాలంబు 5నోడయుఁడు; 6నగరికు
క్కలవారు చంపిరి కడఁగి వాని;

ఆ. వాని 7వాడవారు 8బడిని జంపించిరి
కుక్కవేఁటకానిఁ ; గుక్కవేఁట
కాండ్రు రంద ఱేఁగి కత సవిస్తరముగా
నృపునితోడఁ జెప్ప, నృపతి యలిగి,

మ. తగ వూహింపక, యూరివాడ ప్రజలం
దాఁ జంపఁగాఁ బంచినన్,
"జగతీవల్లభుఁ డైన నేమి?' యని యు
త్సాహించి సన్నద్ధులై

నగరంగొల్వనివార లొక్కదెసనై
నానాయుధోపేతులై
తెగి భూపాలకసేనఁ దాఁకిరి మహో
ద్రేకంబుతో నార్చుచున్. ౬

ఉ. రెండుతెఱంగు మూఁకలును
రిత్తకు రిత్త చలంబు పెంపునన్
భండన ముగ్రభంగుల నొ
నర్పఁగఁ బెక్కులు ద్రెళ్ళెఁ బీనుఁగుల్;
కండలుఁ ద్రెవ్వులుం గలసి
కాలువలై యొసలారె నెత్తురుల్;
కుండలచారుమస్తములు
గుప్పలుగట్టెఁ బురంబువీథులన్. ౭

—కేయూరబాహు II.

1 పేదచూపు. 2 పీనుఁగు. 3 మోఁకలెల్లఁబడఁ బరువెత్తఁగా, 4 సారె పురుగు. 5 పిల్లి పొంతకాఁడు. 6 రాజగృహంపు. 7 వీథిజనులు. 8 వెంబడిసే.

18. 'పాముకన్న నరుఁడు పాతకుండు.'

క. భీకర మగువింధ్యాటవి
నేకలుఁ డనుబోయ తోఁట [1]యీరమున [2]మహీ
నోకహముం దెగ నఱకఁగ,
నా [3]కోటరసీమ నొక్కయహిపతి వెడలెన్. ౧

ఆ. వెడలి, "యేను నిలిచి విహరించుతా విడి
వలదు; దీన నేమి కలదు నీకు?

నన్నుఁ గలసి బ్రదుకు; మెన్నఁడుఁ జేటు లే;"
యనిన వెరఁగుపడుచు నట్లు తలఁగె. 2

క. తలఁగిన, వానికి నహి తన
తలరత్నం బిచ్చి పుచ్చి తా నేఁగిన, ని
మ్ముల వాఁడు నేఁగి పురిలో
పల నొకవర్తకున కమ్మెఁ బది⁴గద్దెలకున్. 3

చ. అట మఱునాఁడు వచ్చిన, మ
హాభుజగేంద్రుఁడు గారవించి, "ని
న్నఁటిమణి యెంత కమ్మితి వ
నా?" యని, మూల్య మెఱుంగఁ దెల్ప, "య
క్కటా! పదివేల కమ్మఁ గవి
కల్పము చేసితి; వింతనుండి మి
క్కుటముగ నమ్ముకొ;" మ్మనుచుఁ
గ్రొత్త⁶ఫణామణి నిచ్చె వానికిన్. 4

క. తనయిల్లు గాచె నని యహి
మనమునఁ బ్రియ మంది యిచ్చుమణులను దినముం
గొనిపోయి యమ్ముకొనుచును
ధనికుం డై, వాఁడు చెల్మి దప్పినబుద్ధిన్. 5

ఆ. "దీని కెచటఁ గల్గు దివ్యరత్నంబులు?
దీని మొదలితావుఁ దెలియ వలయు;"
ననుచుఁ గోరి పోయి, యాపాముచనుజాడ
పట్టి యేఁగి - యొక్క పుట్టఁ గనియె. 6

క. కని తిరిగి పోయి, మఱునాఁ
డనలంబును గసవుమోపు హస్తంబులఁ గై
కొని వచ్చి తోఁట్టలోపలఁ
జొనిపె, భుజంగంబు మిడుకుచు న్మడియంగన్. ౭

క. జాల్మం డిటు గాలిచి యా
[7]వల్మీకముఁ ద్రవ్వఁ జనిన, వడి విషములచే
[8]గుల్మాదులు [9]దరికొనఁగా-
[10]నుల్మకములభంగి- మఱియు నురగము లెగసెన్. ౮

ఆ. ఉరగకులము బోయఁ బొరిగొని శమియించె ;
నట్లు గాకయున్న నదియుఁ [11]దగవె ?
పాము క్రూర మంత్రు ప్రాణులలో నెల్లఁ ;
బాముకంటె నరుఁడు పాతకుండు ! ౯

—సింహాసనద్వాత్రింశిక I.

1 పొదరిల్లు. 2 పెద్దచెట్టు. 3 చెట్టుతొఱ్ఱ. 4 వరహాలను. 5 భ్రాంతితో వర్తించితివి. 6 పడగనున్నమణిని—శిరోమణిని. 7 పుట్ట. 8 తీఁగల గుంపు. 9 మండఁగా. 10 కొఱవులవలె. 11 ధర్మమా ?

19. వైశ్యబాలికప్రజ్ఞ.

క. కాంచీపురమున నొకరుఁడు
కాంచనగుప్తుఁ డనుబుద్ధిగలవైశ్యుఁ, డని
ర్వాంచనుఁడు సుతున కరయం
బంచెం బరిణయము సేయ బాలిక నొకతెన్. ౧

చ. పనిచినవారు వైశ్యకుల
బాలలఁ జూచుచు—నప్పురాంగణం
బున నొక[1] క్రేవ నొక్కరుఁడు
మూటెఁడు [2]ప్రాలకు నూనె సంతలోఁ
గొనఁ జను దెంచి, 'బియ్యము
నకుఁ సరి తైలము వోయు;' మన్న, నా
తనిపలు కెవ్వరుఁ వినక
తద్దయు నవ్వుచు గేలి సేయుచుఁ; ౨

క. "ప్రాలేఁడుమాని కలకుం
దైలము మానెండు పురము [3]దారణ గలుగఁ,
బ్రాలసరి తైల మడిగిన
జాలియ యగుఁ గాని, నీకుఁ జము రే లబ్బుఁ?" 3

క. అని పలుక, మఱియు నడుగం
గని, యచ్చట నున్న వైశ్యకన్య యొకతె యా
తనిఁ జీరి, "కలడు నూనియు,
కొనియెద వే, నమ్ము ప్రాలకును సరిలెక్కఁ." ౪

వ అని పలికి, చేరవచ్చిన మూట దింపించి, బియ్యంబు లెన్న యవిగాఁ జూచి, వానితో మఱియు నిట్లనియె. ౫

క. "ప్రాలొక్కటఁ గొని, దానన
తైలము దిగువాఱఁ బోయుదానను; నీకుం
బోవినఁ, బ్రాలం గొలువుము;
కాలము నీతోడఁ బిదప జగడము లాడఁ." ౬

వ. అనుపల్కులకు వాఁ డొడంబడుటయు; ౭

ఆ. పల్లెరంబుఁ దెచ్చి, పటుబుద్ధి బియ్యంబు
దానినిండఁ గొని, ముదంబుతోడ
నంద వోసెఁ దైల మంచులు దిగువాఱ;—
నవ్విధంబు మెచ్చు నావహింప. ౮

క. ఛని కాంచనగుప్తునకున్
వినిపించిరి యతనివారు వేగమ; యతఁ డం
దునఁ దద్బుద్ధి విశేషము
గొనియాడుచు, దానిఁ దనదుకోడలిఁ జేసెన్. ౯

—కేయూర బాహు I

1 పార్శ్వమున. 2 బియ్యమునకు. 3 వెల.

20. గర్గుని బుద్ధిమాంద్యము.

క. గర్గుఁ డనువిప్రుఁ డొకరుఁడు
దుర్గారాధనముఁ, బెక్కు[1]వాసరములఁ బడుచున్
దుర్గాటవిలోఁ జేయ, ని
రర్గళదయఁ దన్నుఁ జూచి యాయంబికయున్. ౧

క. వర మడుగు మనిన మ్రొక్కుచు
సరభస మగుకాంక్షతోడ, "సంజీవని ని
ర్భరకరుణన్ నా కొసఁగుము
పరమేశ్వరి;" యనినఁ, గొన్ని పచ్చనియాకుల్, ౨

చ. తలఁచినమాత్ర నాత్మకర
తామరసంబున నున్నవాని, ని

ష్ములఁ [2]గృపసేసి, 'పీనిరస
ముం బయిపైఁ జిలికింపఁగా శవ
ష్ములకును బ్రాణముల్ గలిగి
ముంచ్చటిరూపము వచ్చి తేజముం
బలమును జెంది పూర్వగుణ
భంగిఁ జరించుట కల్గు నెల్లెడన్. 3

క. "ఎండవు, తఱుఁగ ;" వనుచు సిడి
చండిక పొడగానరాక చనుటయు, మదిలో
నిండిన సంతసమున వి
ప్రుం డవి కొని, యాత్మపురముత్రోవ నొకరుఁడున్. ర

చ. చనునెడ, నిర్మనుష్య మగు
చక్కటి నప్పెను కాన నెండిపో
యిన యొక [3]పుండరీకశవ
[4]మీారము వెల్వల నున్నఁ, జేరఁగాఁ
జని తనకన్న యౌషధము
శక్తి నిజంబుగఁ జూడ నెంచి, చే
త నలిపి యాకులం బసరు
దానిపయిం బిడిచెన్ గుబుద్ధియై. ౫

చ. పిడిచిన, నేమి చెప్ప ? నతి
భీకరదుస్సహాపుండరీక మ
ప్పుడు తననిద్ర మేల్కనిన
పోలిక మోఁగుచు బిట్టు లేచి య

ప్వేడఁ గగువిప్రుఁ గూయిడఁగఁ
జేసి మృతుం బొనరించి మ్రింగె; మే
ల్వెడసియు బుద్ధి చాలనియ
భాగ్యులు తత్ఫల మంద నేర్తురే! ౬

—కేయూరబాహు II.

1 ఇడుములు. 2 ఇచ్చి. 3 ప్రులి. 4 పొదరిల్లు.

21 సాపాయోపాయము.

మ. ఒక [1]కాసారతటంబునందు నొర పై
యున్నట్టివృక్షంబుపై
బకయుగ్మంబు వసింప, భార్య పురుషుం
బ్రార్థించె, "నోనాథ, య
ర్భకరాజిం దినిపోవుఁ గ్రిందఁగలస
ర్పం; బేపుమై నింక న
చ్చిక నేతెంచుఁ; బ్రసూతికాలమును వ
చ్చెం; గార్య మెట్లుండునో! ౧

వ. అనిన విని బకవిభుం డమ్మహీరుహంబు డిగ్గి కొలనితీరంబున నిల్చి విచారించుసమయంబున నయ్యెడకు నొక్క [2]కులీరంబు చనుదెంచి, "యిది యేమి దుఃఖాకులుండ వై యున్న వాఁడ?" వనిన, నబ్బకం బి ట్లనియె, ౨

ఉ. "నాకులకాంత గర్భ మయి
నందనులం గనునంతలోన, [3]ద
ర్వీకర మేఁగుదెంచి తిని

వేగమ పోయెడు ; [4]నెల్లి నేఁటిలో
-నాకలకంఠి వెండియును
దర్భకులం గనువేళ గాన, నే
నాకులతం దలంకెద, మ
-దాత్మకు నేమియుఁ దోఁప కుండఁగన్. 3

వ. అనినఁ [5]గర్కటకంబు నీకుం దగినయుపాయంబు చెప్పెద
వినుమని యిట్లనియె,— ౪

తే. "[6]నకులవివరంబునందుండి నాగవిభుని
యునికిదాఁకను మీనంబు నొకటి నొకటి
వైచుకొని పోవ, నాముంగి వరుసఁ దినుచుఁ
బాముఁ జంపును ; దీని కుపాయ మిదియె" ౫

వ. అన విని బకం బట్లు చేసిన, ౬

ఆ. [7]కపుచుగాలి పాఱ, [8]గవిఁ బాసి వెలువడి
వరుస మీలఁ దినుచు వచ్చి వచ్చి,
పాముఁ జంపి, పాదపముఁ బ్రాఁకి బకశిశు
ప్రకరభుక్తిఁ దనిసి, నకుల మరిగె. ౭

—పంచతంత్రము-మిత్రభేదము.

1 సరస్సు. 2,5 ఎండ్రకాయ. 3 పాము. 4 రేపో, యీనాఁడినమో.
6 ముంగిస బొరియ. 7 చేఁపమీఁదిపొలసు. 8 గుహ-ఇచ్చట బొరియ.

22 ఫలద్వయము.

ద్విపద,—

"ముద్దులమాంచాల, ముదమున వినుము,—
జన్మవృక్షమునకుఁ జవి గలయట్టి

[1]పటుతరకమనీయఫలములు రెండు ;
కెరలుభోగము లొండు, కీర్తి రెండవది ;
తొలుపండు చవిచూచి తొలఁగు నొకండు ;
మలుపండు చవిచూచి [2]మలఁగు నొకండు ;
వీరలిద్దఱికిని భేదంబు హెచ్చు :
[3]మొదటిఫలంబున మొనసెడురసము
క్షణభంగురం ; బది సమసిపోఁ గలదు ;
రెండవఫలమున రెక్కొనురసము
శాశ్వతం బౌచు—దిశల్ గలదాఁక,
సవితృఁడు గలదాఁక, శశి గలదాఁక,
తారలు గలదాఁక, ధర గలదాఁక,
వారిధి గలదాఁక వరలుచు నుండుఁ ;
ప్రకటఫలద్వయరసమును గ్రోలి
యనుభవించెడివార లరుదు భూస్థలిని ;
[4]ప్రాకృతజనములు ప్రథమఫలంబుఁ
బ్రాపించి సంతృప్తి వడయంగఁ గలరు ;
వీరాంశమునఁ బుట్టి వెలయువారలకు
మొదటిఫలం బది ముఖ్యంబు గాదు ;
మహిమాస్పదం బయి మనసు జ్వలింపఁ
బరుగెత్తుదురు రెండవఫలంబుకొఱకు.
వెలఁదిరో, నీభర్త వీరశేఖరుఁడు,
కీర్తికాముకుఁ డయి [5]కోరుచున్నాఁడు ;

నీవు భోగములపై [6]విరతిఁ ద్యజించి
బాలచంద్రునిమనోభావం బెఱింగి,
భావిమానవుల హృద్భవనంబులందుఁ
[7]దావకీనయశోలతావివర్ధనము
సేయంగఁ గోరుము; చెలువరో, యిప్పుడు,
"బాలచంద్రుని నాఁగఁబట్టంగ వలదు;"
అని యట్లు రేఖాంబ యానతీయంగ,
జననికిఁ దా నమస్కారంబు చేసి
వీరపత్నీమణి ధీర మాంచాల
భర్త వీడ్కొల్పంగ భక్తితో నేఁగె.

—పలునాటివీరచరిత్ర.

1 మిక్కిలియందమైన. 2 తిరుగును. 3 సూర్యుఁడు. 4 పావురులు. 5 ఉత్సహించుచున్నాఁడు. 6 ప్రీతి. 7 నీదైన.

23 ముసలాఖ్యానము.

క. ద్వారవతికిఁ గణ్వుండును
నారదమునివరుఁడు [1]గాధినందనుఁడును బెం
పారంగఁ దొల్లి వచ్చిరి
నారాయణుఁ జూచువేడ్క నరవరముఖ్యా. ౧

సీ. చనుదెంచి పురవీథిఁ జనునవసరమున
[2]వృష్ణికుమారులు విధివశమున
మనముల నవినీతి జనియింప సాంబున
కంగనాలంకార మమరఁ జేసి

కొనివచ్చి, యమ్మహామునివర్గమునకుఁ గిమి
ధ్యావినయమున వందన మొనర్చి,
నిభృతులై, "కారుణ్యనియతాత్ములార, యీ
భామిని బభ్రునిభార్య; [4]ప్రజలఁ
తే. గనునె యిది?" యని యడుగ నాయనలసదృశు,
లా తపోధనవర్యు లయ్యాగడమున
కాత్మలందుఁ గ్రోధానల మగ్గలముగ
నెలయ, నక్కుమారులతోడ నిట్టు లనిరి. ౨
క. "అంబుజనాభునికొడుకీ
సాంబుఁడు గను యాదవక్షయాంపాదన [5]క
ల్యాం బగుముసలము; మావచ
నంబున కనృతంబు లేదు; నమ్ముఁడు మీరల్. 3
సీ. దామోదరుఁడు హలధరుఁడును దక్కంగ
యాదవు లెల్లను నమ్ముసలము
నద్భుతశక్తి గీటడఁగుదు; రబ్బల
దేవుండు దనదైనదేహ మధిక
నిష్ఠమై విడిచి వార్నిధిఁ బ్రవేశించు; భూ
శయ్య నుండంగ నాచక్రధరుని
జర యనురాక్షసి వెరవునఁ బట్టి క్ర
మించు; బోం;" డని చెప్పి, "మెచ్చు గాదు
ఆ. మనము కృష్ణు నింకఁ గను;" టనియెడిబుద్ధి
నమ్మహామునీంద్రు లపుడు మరలి

యాత్మవాసములకు నరిగిరి; మఱునాఁడుం
బుట్టె సాంబుగర్భమున ముసలము. ౪

—మాసలపర్వము.

1 విశ్వామిత్రుఁడు. 2 యాదవులు. 3 కల్లవిషయము. 4 బిడ్డలను. 5 సమర్థమైన

24 వింధ్యాచలనిగ్రహము.

ఉ. నెమ్మి నినుండు మేరుధర
ణీధరనాథుఁ బ్రదక్షిణంబుగాఁ
ద్రిమ్మరుచున్నఁ జూచి [1]పటు
దీధితికిం గరమల్గి వింధ్యశై
ల మ్మనియెన్, "దినేంద్ర, యచ
లప్రభు నన్నుఁ బ్రదక్షిణంబు ని
త్యమ్మును జేయ కేల మతి
దప్పితి? మేరువుఁ గొల్వ నేటికిన్? ౧

వ. అని గర్వించి పలికిన నప్పర్వతంబునకు భానుం డిట్లనియె,— ౨

క. "అనవరతము [2]విధియోగం
బున నేఁ ద్రిమ్మరుదు నమరభూధరముఁ బ్రియ
మ్మున; నాత్మేచ్ఛ యొనర్పఁగఁ
జన;" దనవుడు నలిగి వింధ్యశైలం బంతన్. ౩

క. ఇనశశితారాదులకుం
జూ[illegible]హకుండంగఁ బెరిఁగి [3]జలధరపథ మె

ల్లను గప్పి యుండె వింధ్యం
బనుపమ ముత్తుంగమై సురాద్రిస్పర్థన్. ౪

క. రవిశశిగతు లుడుగుడు, 'నిది
దివ, మిదిరాత్రి;' యని వసుమతీజనులకు-నన
ద్దివిజ మునివరుల కెఱుఁగఁగ
[5]నవగాఢం బయ్యె, నంధ మయ్యె జగంబుల్. ౫

వ. ఇట్లు పెరిఁగిన వింధ్యంబునొద్దకు వచ్చి వేల్పు లెల్ల దాని వర్ధనంబు వారింప నోపక యగస్త్యుపాలికిం జని వింధ్యంబు పెక్కువ యెఱింగించి యిట్లనిరి,— ౬

క. "భువనవ్యవహారమునకు
వ్యవధానం బయ్యె వింధ్యవర్ధనమున; న
ద్దివసకర రజనికర గతు
[6]లవిహత మగునట్లు సేయు మమరమునీంద్రా. ౭

వ. అని దేవతలు ప్రార్థించిన నగస్త్యుండు లోపాముద్రాసహితుండై వింధ్యంబుసమీపంబునకు వచ్చి దానిచేఁ బూజితుండై యిట్లనియె,— ౮

క. "చనియెద దక్షిణదిశకే;
నొనరఁగఁ దెరువిమ్ము. నాకు నుర్వీధర, నీ;"
వనవుడు, "నట్టుల చేయుదు,"
నని పెరుఁగుట యుడిగి వింధ్య మతివినయముతోన్, ౯

వ. [7]"భట్టారకా, విజయంచేయుం," డని భూమిసమానమై యున్న దాని కగస్త్యుం డిట్లనియె,— ౧౦

క. "నా మగుడివచ్చునంతకు
భూమిధర, యీప్రకారమున నుండుము ; నా
తో మైత్రిఁ జేయు ;" మని లో
పాముద్రాధీశ్వరుండు వలికె ముదమునన్. ౧౧

వ. దాని నొడంబఱిచి దక్షిణాశకుం జని లోకంబులకు హితం
బుగా నుండ దొడంగె. వింధ్యంబు నాఁటఁగ నొదిఁగియున్నది. ౧౧

—అరణ్యపర్వము III.

1 సూర్యునకు. 2 బ్రహ్మాయాజ్ఞను, నియతిప్రకారము. 3 మేఘమార్గము - ఆకాశము. 4 దేవతలకును మునిశ్రేష్ఠులకును. 5 మిక్కిలి పెరుఁగుట నది అశక్యమనుట. 6 అవిచ్ఛిన్నమగునట్లు. 7 పూజ్యుఁడా.

25 స్వామిభక్తి.

క. మును కాశీశ్వరుదేశం
బున నొకలుబ్ధకుఁడు వేఁటవోయినచోటన్
ఘనతర 1విషదిగ్ధశరం
బున నేసిన, మృగముఁ దప్పి భూజముఁ దాఁకెన్. ౧

క. పువ్వులఁ గాయలఁ బెరిఁగిన
యావృక్షము శుష్కమయ్యె నవ్విధమున ; ధా
త్రీవర, తదీయ 2కోటర
మావాసముగాఁగ నొకమహాశుక ముండెన్. ౨

క. అది తరువు విడిచి పోవక
హృదయంబున భక్తిపేర్మి నెండను గాలిన్
బెదరక 3ధృతిమై నయ్యెడఁ
కదలక యుండె 4ననుజీవిగౌరవ మెసఁగన్. ౩

ఉ. దాని యుదాత్తవృత్తము 5శ
తక్రతుఁ డాత్మ నెఱింగి వచ్చి, "బెం
డైనది యిమ్మహీజము ; మ
హాతరువుల్ ఫలవృద్ధి నొంది యి
క్కాన ననేకముల్ గలుగఁ
గా, నిటు లేఁటికి నిందు నిల్వ నో
మానితకీరమా ?" యనియె
6మానుషభంగికరూప మొప్పఁగన్. ౪

వ. అనిన విని యాశుకంబు, ౫.

చ. 7"అనయముఁ బండుచుండునెడ
నాశ్రయ మొప్పిన నిల్చి, యెండిపో
యినతఱిఁ బాసి 8పోవ తగ
వెట్లు ? కృతఘ్నత కాదె యివ్విధం
బనిమిషనాథ ?" యన్న నతఁ
డచ్చెరు వంది, "9పురాకృతోపసం
జనితవిశేష, మీఖగము
జానుగ నన్ను నెఱింగె ; దీనికిన్ ౬

వ. మే లొనర్చెదంగాక ;" ౭

క. అని తలఁచి, "నీదుపలుకులు
విని మెచ్చితి ; వరము గోరు విహగోత్తమ, నీ ;"
వనిన శుకము మహీజం
బునకుం జేరెలమి వేఁడె, భూపవరేణ్యా, ౮

ఆ. అమరవల్లభుండు నమృతసేచనమున
భూజమునకుఁ దొంటిపొల్పుకంటె
మిగుల నెలమి సేసె; మేలియాశ్రితు లిట్లు
మనుతు రధిపు; మేలు మఱవ రెపుడు. ౯

—ఆనుశాసనికపర్వము I.

1 విషముపూయఁబడినబాణము. 2 చెట్టులో. 3 స్థైర్యములో. 4 ఆశ్రితునిగొప్పతనము 5 ఇంద్రుఁడు. 6 నరాకృతి. 7 సదా. 8 పోవుట. 9 పూర్వపుణ్యముచేఁగలిగింపఁబడినయతిశయముకలది.

26 వి మ తి సే వ.

క. మందరపురమునధీశుఁడు
మందప్రజ్ఞుండు దుష్టమతి తనప్రజలన్
దుందుడుకుచేష్టలన్ గనుఁ
గ్రందగుకష్టములపాలు గా నొనరించున్. ౧

సీ. ఎలుకవేఁటలపేర నేఁగి [1]పట్టణము బోఁ
ప్రజలయిండ్లు కూలఁ ద్రవ్వఁ బంపుఁ;
జెలఁగి దేగలకుఁ దొండల నేయఁ బోయి ప్రా
జ్ఞామంటపంబులు గాసిసేయుఁ;
గోడిపోరులపేర వాడలఁ దిరుగుచుఁ
బొడఁగన్న కడవలఁ బొలియ వైచు;
వేఁటకుక్కలఁ దెచ్చి విడిచి మందలలోని
మేఁకల కుసికొల్పి మెచ్చి యార్చుఁ;

తే. గాలకింకరులట్టికింకరులు తోడఁ
గూడి రాఁ, గూడి ప్రొద్దును గూడుఁ దొరఁగి,
పెడఁగుఁదనముఁ బ్రల్లదమును వేనవేలు
మదముతోఁ జేయు రాజకుమారుఁ డిట్లు.

క. ఆనరపతి యనువుగ నొక
2వానరపోతంబుఁ దెచ్చి వాత్సల్యముతో
దానిఁ బెనిచి, యాయుధవి
ద్యానిపుణతఁ బొందఁ జేసి, యది వర్థిలుచున్.

క. 3కంచుకము దొడిగి కుండల
చంచ4త్కటకాదిభూషచయ మిడి 5శితఖ
డ్గాంచితరూపముతోఁ దన
6కంచుకి యై యుండఁ బనిచెఁ గదలక యెపుడున్

వ. ఇట్లుండ నతం డొకనాఁడు,

తే. సుప్తుఁ డగుచుండి వానరుఁ జూచి, 'నన్ను,
డాయ వచ్చినజీవుల వ్రేయు ఖడ్గ
ధారఁ దునియంగ, నని చెప్పి కూరె నిద్రఁ;
గపియుఁ బనివూని భూపతిఁ గొలిచి యుండె;

వ. ఆసమయంబున,

మ. 7సుమనోదామము రాజుకంధరమునన్
శోభిల్ల నత్తావికై
భ్రమరం బొక్కటి మూఁగ, దానిఁ గని కో
పవ్యగ్రమై క్రోఁతి ఖ

ద్దమున న్వేసినఁ, దేఁటితోన ధరణీ
కాంతావతంసంబుకం
ఠము రెం(డ)య్యె; [8] వినీతుఁ డైన [9] పతిచే
ష్టల్ చేటు దేకుండునే? ౭

—కేయూరబాహు III.

1 పట్టణమునకరిఁగా. 2 క్రొంతిపిల్ల. 3 పెద్దలాగు [కంచుకులు పెద్దలాగుధరింతురు. "అన్తః కఞ్చుకికఞ్చుకస్య విశతి త్రాసా దయం వామనః." రత్నావళీనాటిక II] 4 వాస్త్రాభరణములు మున్నగుసొమ్ములు పెట్టి. 5 కదనైన. 6 అంతఃపురపాలకుఁడు. 7 పూలదండ. 8 నీతిరహితుఁడు. 9 రాజు యొక్క

27 అహిమూషికోపాఖ్యానము.

*క. క్రూరోరగదమనుం డను
పేరిటి [1]యహితుండొకండు వింధ్యాటవిలో
ఘోరం బగునొక్కసర్ప మ
భీరుండై పట్టి యొక్క పెట్టియఁ బెట్టెన్. ౧

తే. పెట్టి, దానికి నెరగాఁగఁ బట్టి యొక్క
మూషకము వైచి, పెట్టియు మున్నవోలెఁ
గట్టి డించిన, నురగంబు గఱచి రాఁగ
నెలుక బెదరక దానితో నిట్టు లనియె,— ౨

క. "నీ కుపకారము సేసెద;
నా కభయం బిచ్చి కావు; నాకార్యంబున్
నీకార్యంబును మేలై
పోలు, నాతోడఁ జెలిమి చేసితి వేనిన్ 3

ఆ. వాఁడు పట్టినపుడె వానిచే నైనను
జావవలయు; నాకుఁ జావు నిజము;
చచ్చియున్న నన్నుఁ జంపి, చావని నీకుఁ
జెలిన యుండఁదలఁచు టెలుక యగునె?

క. ఏ నధికబలుఁడ; నాచేఁ
గానిది యీయెలుక చేతఁ గా నోపెడునే?
తా నాచెఱ యేవిధమున
మానుచు? నిది కల్ల;" యనుచు మదిఁ దలఁపకుమీ.

క. నాచెప్పినట్లు చేసిన
నీచెఱ విడు; నట్లుగాక నిలుపోపక నీ
వే చంపి నన్ను నోరను
వైచికొనిన మానునే భవత్[2]క్షుత్తెల్లన్?"

క. అనవుడు నురగము సంతస
మున నాఖువుతోడ, "స్వప్నమున నైనను గీ
డొనరింప; నీవు నాచెలి;
నసుమానము దక్కి నమ్ము మానందముతోన్.

వ. [3]ఇక్కరండనిగ్రహ మెట్టుడిపెద వుడుపు;" మనుటయు,

క. "ఏ నొకమంత్రము నీతల
పై నుండి జపించి, జపము వారించి తగం
గా నినుఁ బిలిచెదఁ, గదలక
నీ నయనయుగంబు మూసి నిలు మందాఁకన్."

చ. అని నియమించి దానిశిర
 4మంజిక యొక్క కరండని గ్రహిం
బనుపుగఁ ద్రోసి యాఖు వది
 యప్పుడ పోగా ; ననంతరంబు లో
చనములు విచ్చి చూచి పది
 సంతసముగ౯ వగవుం దలిర్ప నా
5కనుమన దాను నేఁగి భుజ
 గం బాకబొక్క పసించి, యాత్మలో౯, ౧౦

క. "ఎలుక కపటమున నాక
న్నులు ప్రామెను ; మ్రింగ లేక ; 6నో రెరియఁ గటా !
తొలఁగెద ; నిఁ కేటి బ్రదు ?" కని
తలఁచె ; దురాత్ములకు నెందుఁ 7దగవులు గలవే ? ౧౧

—కేయూరబాహు IV.

1 పాములవాఁడు. 2 ఆఁకలి. 3 పెట్టెచెఱ. 4 భయపడక. 5 సందు నసే. 6 నోరూరుచుండఁగా. 7 ధర్మములు.

28. శ్రీ కృష్ణుని దుడుకు చేతలు.

వ. గోపికలు యశోదకడకు వచ్చి యిట్లనిరి,— ౧

క. బాలురకుఁ బాలు లే వని
బాలెంతలు మొఱలు వెట్టఁ బకపక నగి, యీ
బాలుం డాలము సేయుచు
నాలకుఁ గ్రేపులను విడిచె నంభోజాక్షీ. ౨

క. పడఁతి నీబిడ్డఁడు మా
కడవలలో నున్న మంచి కాఁగినపా లా

పడుచులకుఁ బోసి, చిక్కిన
కడవలఁ బో నడిచె; నాజ్ఞ గలదో లేదో?

క. మీపాపఁడు మాగృహముల
[2]నాఁపోవఁగఁ బాలు ద్రావ నగపడకున్నన్,
గోపించి పిన్నపడుచుల
వాపోవఁగఁ జిమ్ముకొనుచు వచ్చెం దల్లీ. ౬

మత్త. పుట్టిపుట్టఁడు, నేఁడు దొంగిలఁ బోయి మాయిలు సొచ్చి తా
నుట్టి యందక ఱోలుఁ బీఁటలు నొక్కఁప్రో విడి యెక్కి చే
వెట్టఁ జాలక కుండ క్రిందొక పెద్దతూఁ టొనరించి, మీ
పట్టి మీఁగడ పాలుఁ జేరలఁ బట్టి త్రావెఁ దలోదరీ. ౭

క. ఆడం జని వీరల పెరుఁ
గోడక నీసుతుఁడు ద్రావి యొకయించుక తాఁ
గోడలి మూతిం జమిరినఁ,
గోడలు [3]మ్రుచ్చనుచు నత్త గొట్టె లతాంగీ ౮

క. వారిల్లు సొచ్చి కడవలఁ
దోరం బగునెయ్యి ద్రావి, తుది నాకడవల్
వీరింట నీసుతుం డిడఁ,
వారికి వీరికిని దొడ్డవా దయ్యె సతీ. ౯

క. "వేలుపులకు! నాకంటెను
వేలుపు మఱి యెవ్వఁ?" డనుచు వికవిక నగి మా
వేలుపులగోడపై నో
హేలావతి, నీతనూజుఁ డెంగిలి చేసెన్. ౧౦

ఆ. నమ్మి నిదుర వోవ నాపట్టి నుంచు మా
లేఁగతోఁకతోడ లీలఁ గట్టి,
వీథులందుఁ ద్రోలె; వెలఁది, నీకొమరుండు,
రాచబిడ్డఁ డైన నవ్వ మేలె?

క. నాపట్టి పొట్ట నిండఁగఁ
బైపడి నీపట్టి వెన్న బానెం డిడ, నాఁ
డూపిరి వెడలదు; వానిం
జూపెద; నే మైన నీవ చుమ్మి లతాంగి. ౧౦

సీ. కలకంఠి, మావాడ గరితల మెల్ల నీ
పట్టి రాఁగలఁ డని పాలుపెరుఁగు
లిండ్లలోపల నిడి యే మెల్లఁ దనత్రోవఁ
జూచుచో, నెప్పుడు సొచ్చినాఁడొ!
తలుపులముద్రలుఁ దాళంబులును బెట్టి
యున్నచందంబున నున్న వరయ;
నొకయింటిలో నాడు, నొకయింటిలోఁ బాడు,
నొకయింటిలో నవ్వు, నొకటఁ దిట్టు,
ఆ. నొకట వెక్కిరించు, నొక్కొకచో మృగ
పక్షిఘోషణములు పఱఁగఁజేయు;
నిట్లు సేసి వెనుక నెక్కడఁ బోవునో
కాన్పరాఁడు, రిత్తకడవ లుండు. ౧౧

క. కడు లచ్చి గలిగె నేనిం,
గుడుతురు, గట్టుదురుగాక, కొడుకుల నగుచున్

[5]బడుగులవాడలపైఁ బడ
విడుతురె రాకాంత లెందు విమలేందుముఖీ ? ౧౨

క. ఓయమ్మ, నీకుమారుఁడు
మాయిండ్లను బాలుఁ బెరుఁగు మననీఁ డమ్మా ;
పోయెద మెక్కడి కైనను ;
మాయన్నల [6]సురభులాన మంజులవాణీ. ౧౩

—భాగవతము-దశమస్కంధము.

1 జగడము. 2 తనియఁగా. 3 దొంగ. 4 పిల్లజుట్టు. 5 అశక్తుల. 6 ఆవులు.

29. పవనశాల్మలీతరుసంవాదము.

తే. "బూరువా, యింతపఱపును బొడవుఁ గల్గి
నీవు మృగపక్షిసంశ్రయణీయ మగుచు
నునికిఁ గని ప్రీతి నడిగెద ; ననిలుచేతఁ
బడు నొకప్పుడు తరులు, నీపడమి యెట్లు ? ౧

క. "పవనునకును నీకును బాం
ధవము గలదొ ? యతఁడు నిన్ను దయ రక్షింపన్,
సవినయవృత్తిని బ్రదికితొ ?
చెవులకు నింపెసఁగ నిజము సెప్పుము నాకున్." ౨

వ. అని హిమవంతంబునందుఁ బెద్దకాలంబునుండివరలునొక్క శాల్మలీమహీజంబును జూచి నారదమునీంద్రుఁ డడిగెను.

క. అని యడుగ, బూరు వి ట్లను,—
"అనిలునిబల మస్మదీయ మైనబలముతో

1నెన గా ; దేర్పడ విను, పదు
నెనిమిది యగునంశమునకు నెనయ దరయఁగన్." ౪

వ. అని పలుకుటయు నమ్మునీంద్రుండు, ౫

ఆ. "అమ్మచెల్ల! యిట్టు లనకుము ; కొండలు
లోనుగాఁగఁ బవనుచే 2నపాస్త
మహిమము లగు టెఱుఁగుమా ; భూతములచేష్టి
తములు వాయువశగతములు గావె ? ౬

క. అనుటయుఁ 3బెలుచని మొలుఁగున,
"ఘనమూలప్రబలశాఖాకాండుర్జయు న
న్నును దాఁకిన నతని4ప్రభం
జనుఁ డనునామంబునకు నసత్యత వచ్చున్." ౭

వ. అని గర్వంపుమాట లాడినయాశాల్మలిం జూచి సురముని ప్రవరుండు,— ౮

చ. "మఱవక యుండు నీబిరుదు
మాటలు ; నీ విటు లంట మారుతుం
డెఱిఁగెడు నెట్లు ;" నంచు వెస
నేఁగి సమస్తముఁ జెప్ప నాతఁడే
త్తెఱఁ జనుదెంచి, "నీవెఱు క
డిందిమగండవు ? నిన్నుఁ దాఁకినం
జెఱుతఱు పేరు ! బూరుగ, న
శించితిగా కిట పల్కు లేటికిన్ ?" ౯

మ. అని కోపంబునఁ బల్క నప్పవనుతో
నాభూరుహం బింత పె
ల్చన, "నీ వాఁడెదునంత తక్కువనె? జే
ల్వా, లోకసామాన్యవృ
త్తనికాయంబును నన్ను నొక్కటిగ ని
చ్చం జూచితే" యన్న న
ల్లనిన వ్వొప్పఁగ నాసమీరణుఁడు [6]హే
లాస్ఫూర్తుఁ డై యిట్లనున్. ౧౦

క. "ఒకనాఁ [7]డజుండు నీనీ
డకు [8]డబ్బా టరుగుదెంచుటయు, నమ్మ లా
త్మకుఁ బ్రేఁగ్గ మన్నించిన
[9]మెకమెకపడి; యిట్లు పలుకుమీ తగ రేపున్." ౧౧

వ. అని పలికి బలుమొగంబుతోడం బోయిన, నబ్బూరువు దలంకి,

చ. "మనుగడ దప్పనొక్కొ? ముని
మాటలు గైకొన నైతి; నాబలం
బన నది యెంత? యుగ్రత మ
హాబలురాకకు నోర్వఁ జాల; నా
తని నొకభంగి గెల్తు;" నని
తాఁ దఱపోసి హరించె నాకులుం
గొనలును జొంపములో నిడుద
కొమ్మలు రే యగుదున్ రయంబునన్. ౧౨

వ. అట్లు తన్నుం దాన విఱుచుకొని యున్నంత, ౧౩

చ. "ప్రతినరు నీడు గా భయద
భంగిఁ బ్రభంజనుఁ డేఁగుదెంచి యా
తిరుహాముం గనుంగొని, "యి
సీ! యిది నాపని నీవ చేసి ; తీ
[10]ధృతి కిఁక సంతసింపు ; మిటు
తేజముఁ బొందుము ; నీదుబాంధవ
ప్రతతికి నివ్విధంబునను
పాయము మే లెఱిఁగింపు పెంపునన్." ౧౫

వ. అని యుల్లసం బాడి యా[11]సదాగతి సనియె ; నట్లు శాల్మలి
పవనుచేత భంగంబు నొంది వగం గుందెను. ౧౬.

—శాంతిపర్వము, III.

1 సమానము. 2 పోఁగొట్టఁబడిన. 3 పెద్దదైనకంఠముతో. 4 వాయువు (వ్యు. వృక్షశాఖాదులను విఱుగఁగొట్టువాఁడు.) 5 పరాక్రమముతో. 6 విలాసాతిశయముతో. 7 బ్రహ్మ. 8 అకస్మాత్తుగా. 9 ఉద్గతినొందితివి. 10 ధైర్యమునకు. 11 వాయువు.

30 కపిలాఖ్యానము.

సీ. దేవత లాఁకొని దేవతాజ్యేష్ఠునిఁ
గానంగఁ బోవ, నాకమలజన్ముఁ
డమృత మిచ్చిన, ముద మారఁగా ద్రావఁ ద
[1]త్సురభిత్వసంపద [2]సురభి పుట్టె ;
నది [3]సౌరభేయుల నవని నుత్పాదించె ;
నొకయప్డు హిమగిరియుపరితల మ

లంకరించుచు నవి శంక యించుక లేక
యున్నెడ, వానిలో నొకటి లేఁగ
తే. చన్ను గుడువఁ దదాస్యనిష్యందమాన
మైన 4దుగ్ధ ఫేనము పవమాననిహతిఁ
దూలి దప ముగ్రముగఁ జేయుశూలిమౌళిఁ
బడినఁ నద్దేవుఁ డధికకోపంబు గదుర.
క. 5చిచ్చులుక న్నదరఁగ వే
విచ్చినఁ 6కపిలత్వ మొందె 7విబుధప్రకరం
బచ్చెరు వందుచుఁ గన్గొన
నచ్చెరువపార ఖేయు లమలచరిత్రా.
క. అవి బిట్టు బెదరఁ, దక్కటి
యవియు నదరె బెదరె ; నిట్టు లగ్గోవులు వా
తె వెసను సోమునిపాలికి ;
నది యంతయుఁ దా నెఱింగి యజుఁ డేతెంచెన్.
సీ. ఏతెంచి 8నిభృతిమై ధీశ్వరచరణాంబు
జములకు నెఱఁగి, హస్తములు మొగిచి,
"యమృతసిక్తుఁడ వైతి ; వఖలేశ, గోవుల
కెంగిలి లే ; దిందుఁ డెట్టు లమృత
మొసఁగు, నట్టుల గోవు లొసఁగు దుగ్ధంబులఁ ;
దద్వత్స9పీతదుగ్ధంబు శుచియ ;
శాంత కోపము దక్కి కరుణింపు ;" మని యొక్క
కమనీయవృషభంబుఁ గప్పమిచ్చె ;

తే. శివుఁడు ప్రియమంది దానిఁ గేతువును వాహ
నంబుగాఁ జేసి, సకలజనంబు నెలమి
వృషభకేతనుఁ డనియును వృషభవాహ
నుం డనియుఁ బేర్కొనఁగ నొప్పి యుండు జగతి. ౫౯

వ. ఇట్లు ప్రసన్నుం డయి తనచూపునం గపిల లయినగోవులకుం
దక్కినవర్ణంబులగోవులకంటె నుత్తమత్వంబు గలుగ వరం
బిచ్చి విరించిని వీడ్కొలిపె. ౬౦

—అనుశాసనికపర్వము III.

1 పరిమళాతిశయముచేత. 2 కామధేనువు. 3 ఆవులను. 4 పాల నురుఁగు. 5 అగ్నికన్ను (మూఁడవకన్ను). 6 గోరోజనమువంటి రంగుకలుగుటను. 7 దేవసమూహము. 8 వినయముతో. 8 త్రావఁబడిన పాలు.

31 శశవిజయము.

*క. తొల్లి పదిరెండు [1]శరదము
లెల్లెడ వఱ పొందె; సరము లింకెను; బ్రాణుల్
దల్లడ మందెను; మనుగడ
కల్లగఁ గన్పట్టె నొక్క కాంతారమునన్. ౧

*క. కరియూథ మొండు తమదా
సర మెండఁగ, [2]నీరువట్టు సైఁపగ భరమై
సరభసరీతిని నెల్లెడ
నరయుచుఁ, దుది నొక్కమడుఁగు నతిహర్షమునన్. ౨

వ. కని యందుఁ జొచ్చిన, 3

తే. అట్టిసంరంభగమనంబునందు నందుఁ
గల శశంబులు తత్పాదఘట్టనమున

మ్రుంది మృతిఁ బొందుటయుఁ, జింత నొంది శశక
నాయకుండు శిలీముఖనాముఁ డపుడు, ౪

వ. గజంబు లచ్చోటు వాసి చనునుపాయం బూహించి, ౫

ఆ. కదలిపోయి చంద్ర[5]కాసారమున కెంతొ
చెంత నున్న శైలశిఖర మెక్కి
నిక్కి, "యోగజేంద్ర, నీకు నేమమె?" యన్నఁ
దొండ మెత్తి చూచి కొండమీఁదు. ౬

వ. "నీ వెవ్వండవు? ఎచటినుండి నీ వేమికార్యంబున కిట వచ్చి
తివి?" యని యూథపతి యడిగిన నా శశపతి యి ట్లనియె. ౭

తే. "[6]ఓషధులఁ బ్రోచి, జీవుల నుద్ధరించు
[7]కైరవాప్తునిదూత; నిక్కడకు నన్ను
నతఁడు పుత్తెర వచ్చితి; [8]నవితథముగఁ
బ్రభుని [9]కార్యార్థ మే నిదె పల్కువాఁడ. ౮

క. ఈకొలను చంద్రుపేరఁ
బ్రాకటముగ మున్ను కలిగె; బహుపక్షికుల
[10]వ్యాకీర్ణతటమహీజ
శ్రీ కన్గొని పొగడుచుంద్రు సిద్ధులు దీనిన్. ౯

క. ఇందులకుఁ గావలిగాఁ
బొందుగ మమ్మునిచినాఁడు [11]బుధజనకుఁడు మ;
మ్మిందఱను మట్టి చంపితి;
రిందునితో వైరపడఁగ నెంతటివారల్? ౧౦

క. శశికిఁ వంశ్యుల మగుటను
శశకము లనఁ బరఁగి ధాత్రిఁ జరియింతుము ; క
ర్కశహృదయులార, మీ కిఁక
వశ మగునే నిలువ ?"—ననిన వారణ మనియెన్. ౧౧

క. "ఈ తెఱఁ గెఱుఁగక వచ్చితి ;
మీ తెరువున నడవ మింక ; నేఁ గెద మిదె ; మీ
రీతఁ బొర్వఁగఁ దగు ;" నని
[12]మాతంగపుఁ డచటు వాసె మదగజములతోన్. ౧౨

వ. అనంతరము శశకంబులు చంద్రకాసారంబున సుఖముండెను.

—పంచతంత్రము, సంధి.

1 సంవత్సరములు. 2 అనావృష్టి. 3 దప్పి. 4 సందేళ్లు. 5 సరస్సు. 6 మందుచెట్టులు. 7 చంద్రుఁడు. 8 నిజముగా. 9 కార్యరీతిని. 10 మిక్కిలి నిండియున్న తీరవృక్షశోభ. 11 చంద్రుఁడు. 12 గజరాజు.

32 హంసము అ.

క. కాంచనపక్షం బగురా
యంచం గనుఁగొని నృపాలుఁ డనురాగముతోన్
"వంచించి పట్టుకొనియెద ;"
నంచుఁ దలఁచె దైవఘటన కనుకూలముగాన్. ౧

వ. ఇట్లు పట్టుకొని దానిబంగరుఱెక్కలరూపసంపద కద్భుతం
బంది చూచునలమహారాజున కారాయంచ మనుజభాషల
నిట్లనియె, ౨

క. "ఱెక్కలకొనలం గలిగిన
యిక్కాంచన మాసపడియెదే నృప ? నీ కే

యక్కట దీనం దీరెడు
నక్కట! [1]నీహారకణిక నబ్ధికిఁ బోలెన్? ౩
చ ఎఱుఁగనె నీవు ప్రాంతమున
నింతటనంతట నున్కి; యింత యే
మఱుదునె? నిన్ను విశ్వజన
మాన్యుఁడ వంచును విశ్వసించి యి
త్తఱి సుఖనిద్రఁ బొందితి వృ
థామతి; [2]నెట్టన యాత్మ నమ్మినం
జెఱుపఁ దలంతురే ఘనులు
చిత్తమునన్ బగవారి నేనియున్? ౪
ఉ హింసయ నీకు వేడ్క యగు
నేని, గృహాశ్రయ మైనయీసరో
హంసముఁ జంప నేల? కఱ
వా [3]తర్గువాత వసుంధరాధిపో
త్తంస, విజృంభమాణభుజ
దర్పనిరంకుశసాహసక్రియా
[4]సాంసలచిత్తవృత్తు లయి
మత్తిలి యుండునరాతిభూపతుల్? ౫
వ ఫలకుసుమమూలమాత్రంబున శరీరయాత్ర నడపుచు, మునులుంబోలె, సలిలంబులలోనం దపంబు సేయుచున్నారము. మామీఁద దండనీతి ప్రయోగింప నీకుం దగునె? యదియుంగాక,

సీ. తల్లి మదేకపుత్త్రిక, పెద్ద, కన్నులు
గాన విప్పుడు ; మూఁడుకాళ్లముసలి ;
యిల్లాలు గడు సాధ్వి, యేమియు నెఱుఁగదు,
పరమపాతివ్రత్యభవ్యచరిత ;
వెనుక ముందఱ లేరు నెన రైనచుట్టాలు ;
[5]లేవడి యొంతేని జీవనంబు ;
గానక కన్నసంతానంబు శిశువులు ;
జీవనస్థితి కేన [6]తానలంబు ;
తే. కృపఁ దలంపఁగదయ్య యోనృపవరేణ్య ;
యభయ మీవయ్య యో[7]తుహినాంశువంశ ;
కావఁగదవయ్య యర్థార్థికల్పశాఖి,
[8]నిగ్రహింపకువయ్య, యోనిషధరాజ." ౭

వ. అని విలాపంబు సేయుచు దృగ్గోళకంబుల వేఁడికన్నీరు వెడల గోలుగోలున నేడ్చినం గృపాళుం డై యాభూపాలుండు హస్తపల్లవంబులు వదలి, "రాజహంసంబ, పొమ్ము, సుఖం బుండు ;" మని విడిచిపుచ్చెను. ౮

—శృంగారనైషధము. ౧ ఆశ్వా.

1 చిన్నమంచుబొట్టుచేత సముద్రమునకుంబోలె. 2 మిక్కిలి. 3 అవల. 4 పొగరుగొనిన మనోవృత్తులుగలవారయి. 5 పేదఱికము. 6 ఆధారము. 7 చంద్రవంశమువాఁడా. 8 దండింపకుము.

33 శుకియుక్తి.

చ. ఒకనైను గానలో నొకమ
హోన్నతభూజమునందు బాలకా

బలిమల [1]నస్ఫుటాప్రబల
పక్షములం గలవానిం బ్రోచికొం
చొకశుకి యుండు ; న త్తరువు
నొద్దన చిక్కనివెల్లమ్రానియం
దొక [2]ఫణినాయకుండు గర
ళోల్బణుం డుండును [3]కోటరంబునన్. ౨

వ. ఇట్లుండ నొకనాఁడు బోయ యొకండు తనపిల్లలఁ జంపఁ జె ట్టెక్కినఁ, జిలుక వెలఁది జాలిమెయి నతనితో ని ట్లనియె.

క. "అన్నన్న ! లేవె పక్షులు ?
కన్నులు తెఱవనివి తిన్నఁ గలదే చవి ? వే
[4]మన్నిగొన నేల ? విడువఁగ
దన్న ; యకట ! చంపఁ గూడునయ్య శిశువులన్ ?" 3

చ. అనవుడు బోయ యి ట్లను శు
కాంగనతోఁ, "నడలంగ నేల ? నీ
తనయులఁ జంప నేను ; [5]బిసి
తంబులు [6]బ్రాఁతియె నాకు ? వీనిఁ గై
కొని వెలవెట్టువారికడ
కుం జని యమ్ముదు ; [7]పిల్చి వారునన్
బెనుతురుగాని, వీని కొక
పీడ యొనర్పరు ; నమ్ము నెమ్మదిన్. ౪

క. అనవుడు దానికిఁ గీరాం
గన, "సంపంగ నొల్ల వేని, గనకముపైఁ గాం

ఘున పట్టి తేని, విడు నా
తనయుల ; నీ కేసు జూపెదను హేమంబుల్. ౫

మ. ప్రకటశ్రీయుతుఁ డొక్కఁ డీయడవిలోఁ
బాటచ్చరశ్రేణిబా
ధకు నల్లంబున నోడి యున్న తనయ
ర్థం బొక్కచో డాఁచెఁ ; ద
ప్పక యేఁ జూచితి ; నున్న దాపసిఁడి ; చూ
పం జాలుదున్ ; నన్నుఁ బు
త్రకులన్ గాచెద నెల్ల నాఁడు నని వం
తం బాపి రక్షింపుమా.” ౬

మ. అనినన్ బెన్నిధి యప్పుడే కనినయ
ట్లానందముం బొంది, “యే
నిను నమ్మించుదు ;” నంచు [9]శాబకముల
[10]న్నీడంబులోఁ బెట్టి, చ
య్యన భూమీజము డిగ్గి పోయ నియతుం
డై యొక్కచో నిల్చి, యు
గ్లను బోనున్ వెస ముట్టి నమ్మఁ దగుప
ల్కుల్ వల్కె నిర్వంచనన్. ౭

వ. అప్పుడు కీరవనిత వానితో ని ట్లనియె. ౮

క. “నమ్మిక లవి యేమిటికిం ?
గ్రమ్మఱ వచ్చెదవె నీవు ? ఖగమృగబహుదుః

ఖమ్ములకును నాచూపెదు
సొమ్ములపైఁ జేయి వెట్టి సుఖివైనతుదిన్." ౯

వ. అని పలికి యిదె రమ్మని తోడ్కొని చని, ౧౦

గీ. [11]పూనుఁగాఁడియంతభుజగంబు లో నున్న
వెలఁగమ్రానివెడఁదతోలట సూపి
"దీనఁ జేయి వెట్టు; లోన నున్నది సవి
శేషహేమ;" మనుచుఁ జిలుక చెప్పె. ౧౧

ఉ. చెప్పిన, వెఱ్ఱిబోయ [12]వల
చే యటు సొన్పుడు, నందుఁ గన్నులన్
నిప్పులు రాలుచున్న మహా
నీయగరోజ్జ్వల భీషణోరగం
[13]బుప్పలవాయిఁ దిన్న, విష
ముగ్రత నెక్కుడు, దృష్టిజీకటుల్
గప్పఁగ, నోరఁ బెన్నురువు
గ్రమ్మ, మృతుండయి కూలె మేదినిన్. ౧౨

—కేయూరబాహు, IV.

1 లెస్సగా పోటమరింపని బలములేని ఱెక్కలుగలవానిని. 2 పాముల ఱేఁడు. 3 చెట్టుతొఱ్ఱలో. 4 చంపనేల? 5 మాంసములు. 6 అరుదా? 7 కాని. 8 దొంగగుంపుయొక్క. 9 పిల్లల. 10 గూటిలో. 11 ఎద్దులు అఱ్ఱుపైఁదాలుచునట్టి కాఁడిప్రమాణముదైన. 12 కుడిచేయి. 13 బొట్టన బొట్టన వ్రేళ్ళనడుము.

34 గరుడుని పరాజయము.

క. అంబుధితీరంబునఁ గూ
ర్మంబులు చరియించుచుండుఁ; బ్రతిదినమును వా
నిం బట్టి తనకు నాహా
రంబుగఁ గొనుచుండుఁ బక్షిరా జుగ్రుం డై. ౧

వ. ఇట్లుండ నొక్కనాఁడు,— ౨

చ. వననిధినీట నిల్చి ఖగ
వల్లభుతో నొకకూర్మముఖ్యుఁ డి
ట్లనియె, "మదీయబంధునివ
హంబులు దేవర వాతఁ ద్రుంగె; నే
న నిలిచినాఁడ; నిప్పటికి
నాకుఁ దొలంగినఁ బోదు; నీకు నా
కు నొకటి పన్నిదంబు సమ
కూఱునె? యోలము మాని చెప్పుమా." 3

క. అనుటయు నవ్వుచు 1వినతా
తనయుం, "డది యేమి పన్నిదము? సెప్పవయా;"
యనవుడు, "నలుగక చిత్తం
బున నించుక యవధరింపుము, మహావిహంగా. ౪

మ. 2ఉడువీథిన్ వెస నీవు వాఱి, జవస
త్త్వోత్సాహా, యంభోధిలో
గడపం బాఱెద; నిన్ను నేను మిగులం
గాఁ జాలిన క్లైన, నె

న్నఁడు భక్షింపకు మమ్ము ; నోడినటులైనం, మాకులం బెల్ల నె
ప్పుడు నాహారముగోమ్ము నీవు వినతాపుత్త్రా, ఘహాధార్మికా. ౫

వ. ఇవ్విధంబు సేయం దలంపు గలిగెనే నొక్కనాఁ డిచటికిం విజయంచేయుం ;" డనియె. ఖగరా జొడంబడి పోయె ; న దెల్ల తనచుట్టంబులతోఁ జెప్పి కూర్మవల్లభుఁడు వారలతో ని ట్లనియె,— ౬

క. "ఆమఱి యెడఁ బది పది గా
సాముద్రతటంబునీరఁ జని యుండి, ఖగ
స్వామి పఱవంగ, నాతని
కాముందటివాఁడు చూపునది [3]పొడ వచటన్." ౭

*క. అని యనుకొని పతగాధిపు
ననిపినయెడఁ గూర్మవిభుఁడు నట్టులె యుఱఁ, ద
క్కిన వది మొదలుగ బహుయో
జనములవఱ కంతనంతఁ జక్కఁగ నిలిచెన్. ౮

వ. మఱునాఁడు [4]సమయప్రకారంబు సను దెంచి, ౯

క. గరుడుం డవ్వలనిక్కిస
త్వరగతిఁ గూర్మంబుఁ బిలిచి, వారిధిపైనం
బరవీథిఁ బెద్దయును ద
వ్వరుగుచు, నది చిక్క నోపు నని [5]చీరుటయున్. ౧౦

క. "ఓ" యని పలుకుచు ముందఱఁ
దోయధిలోఁ గచ్ఛపంబు తోఁచిన, మఱియున్
వాయుగతిఁ బఱచి చేరిన,
నాయెడ నగ్రమునఁ గరుత న్నల్లన నెగసెన్. ౧౧

వ. అవ్విధంబుఁ గని యచ్చెరువందుచు, ౧౨

క. అందుండి మగుడఁ బఱచుచు
ముందఱ నెట్టన పిలువ, ముందఱ నంతం
తం దోఁచుచు, నగ పిలుపులు
ముందఱగాఁ జేసి పక్షిముఖ్యుని గెలిచెన్. ౧3

క. అతఁ డటు జితుఁ డౌటను ల
జ్జితుఁ డై మీ కెంత నెగ్గు నేయం; [6]ప్రమద
స్థితి నిలువుఁ" డనుచుఁ బోయిన
నతిసంతోషమునఁ గచ్ఛపావళి యుండెన్. ౧౪

— కేయూరబాహు. III.

1 గరుత్మంతుఁడు. 2 ఆకాశమున. 3 పాదపుసూపునది = పాదసూత్ర నది—కనఁబడునది. 4 ఒడంబడిక చొప్పున. 5 పిలువఁగా. 6 సంతోషముతో.

35 సిరియాళుని యాత్మస్థైర్యము.

[ఉజ్జయింట విద్య నభ్యసించుచున్న సిరియాళునియొద్దకు తన్మది చలింపఁజేయుకుతూహలంబున జటాధారి యై జంగమ రూపంబున పరమశివుం డేఁగుదెంచెను. అప్పుడు,]

తే. ఆ[1]జటాధారి చేరంగ నరుగుదెంచి,
తనకు సాష్టాంగ మెఱఁగి తాత్పర్య మెసఁగఁ

గేలుదమ్ములు మొగిచి [2] కెలన నున్న
చిన్నిముద్దులసిరియాళు సెట్టి కనియె.

శా. "అన్నా, యీచిఱుతొండనంబి యనుపా
పాత్ముండు మీతండ్రియే ?
యన్నిర్భాగ్యుఁడు జోగి కొక్కరునికిన్
[3]హాలామదోన్మాదికిన్
నిన్నుం జంపి [4]మహోపహారపుఁగ వం
డింపంగ నున్నాఁడు ; సం
పన్న స్నేహముతోడ నీకు నెఱిఁగిం
పన్ వచ్చితిం జెచ్చెరన్. 2

క. కడుపునఁ బుట్టినకూరిమి
కొడుకున్, సుకుమారమూర్తి, గులవర్ధనునిన్,
మెడ గోసి చంపి [5]సంజూడుఁ
గుడుపుల జోగులకుఁ బెట్టుక్రూరులు గలరే ? 3

తే. దానవుఁడు గాక వాఁ డేటితండ్రి ? చెపుము;
చెక్కు గీఁటిన వస వల్చు చిఱుతవాని
మత్తుఁ డొక్కఁడు మధుపానమత్తుఁ డగుచు
నిన్ను వేఁడినఁ జంపఁగ నిశ్చయించె. 4

వ. [6]"జీవన్ భద్రాణి పశ్యతి', యనువేదవచనం బవలంబించి యెక్కడికేనిం బోయి యీబాధం దప్పించుకొనుట నీకుం గర్తవ్యంబు." 5

చ. అనవుడునుం గుమారుఁ డిట్లను

యాఘోషము నీవలు మూరిడింపు, నో

యనఘచరిత్ర, నీకు నిటు

లానతియీఁ దగునయ్య! నీకుఁ గా

దని పలుకంగ నాకు ఘ

మయ్యెడిఁగాక, పరార్థమై తనూ

ధనము వ్యయింపఁగల్గుటక

దా జననైకఫలం, బెఱింగినన్. ౬

తే. ఎఱుక చాలనివాఁ డంచు నేమి దధీచి?

నల్పబుద్ధులె [8]మేఘవాహనుఁడు శిబియు?

ధరఁ "బరోపకారార్థమిదం శరీర"

మనెడు వాక్యంబు వినవె, యింత వినవె? ౭

తే. [9]అధ్రువంబును, గనుమూలమైన దేహ

మనఘ, యుపకారార్థమై వ్యయించి,

ప్రవిమలంబుఁ గల్పాంతరస్థాయి యైన

కీర్తికాయంబుఁ గైకొంట కాదె యేమి?" ౮

వ. అనిన జనకుండు దడంగ పుత్రుని ... విడుచు ... కంఠబు నధిపుండు వాని ప్రాణము విడిచి పోయెను. ౯

—హరవిలాసము, II.

1 తాపసి. 2 ప్రశ్న. 3 పారాయణస్తుతి పిచ్చియొసగినవానికి. 4 గొప్పకానుక. 5 నానావిధభోజనములను. 6 "బ్రతికియుండిన శుభములు పడయావచ్చు." 7 శరీరమనుధనము. 8 జీమూతవాహనుఁడు-నాగులరక్షింప ప్రాణమర్పించినవాఁడు. 9 అనిత్యము.

36 సేతుబంధనము.

*క. రెండవవారాశివలెన్
మెండగుకపిసేన వారినిధితీరమునం
దుండ; న[1]కుంఠితమార్గణ
మండితుఁ డగురాముఁ డనియె మర్కటవిభుతోన్.

క. "మనబల మిది యతిబహుళము ;
వననిధియును దుస్తరంబు ; వానరవర, యి
వ్వననిధిఁ గడచునుపాయము
మన కొక్కటి నిశ్చయింపుమా తగుబుద్ధిన్." ౨

తే. అని విచారించునెడఁ గొంద అధిపుఁ జూచి
[2]జడధి బలితంపుఁదెప్పలఁ గడత మనిరి ;
ఘనపుఁ [3]గలములు సమకట్టి కడత మనిరి ;
కొంద; అంతయు విని రఘునందనుండు. 3

సీ. అల్లన నగుచు ని ట్లనియె, "మీచెప్పుటల్
దగినయుపాయంబు లగున యయిన
నగణితం బైనయీహరిసైన్యముల కెల్లఁ
గలములుఁ దెప్పలు వలయునన్ని
సమకట్టు టరయ నశక్యంబు, శతయోజ
నంబులపరపైనయంబురాశిఁ
గలములఁ దెప్పలఁ గడచుచో రిపుకోటి
యెడరునఁ బైఁ బడి పొడువ కున్నె ?

తే. అదియుఁ గాక యల్పు లగువనౌకోగణముల
యోజ శూరతతికిఁ దేజ మగునె ?
కాన నాదుమతము గా; దివ్విధంబు నా
మనసునిశ్చయంబు వినుఁడు మీఁదు. ౮

చ. వ్రతము ధరించి నిష్ఠ నుప
వాసవిధిన్ గొలుతున్ సముద్రు; నా
కితఁడు ప్రియంబుతోడఁ దెరు
విచ్చుట యంతన కల్గె నేని మే;
లితరునిఁగా ననుం దలఁచె
నేని, యమానుషరోషవేషదీ
పితశరవహ్ని నిజ్జలముఁ
బీల్చెదఁ; ద్రెళ్చెద నొక్కక్రేల్మిడిన్." ౯

వ. అని పలికి దశరథసూనుండు దాసును దమ్ముండును నుపవసించి దర్భశయనులై జలధీంద్రు నుపాసించుచున్నంత సముద్రుండు పొడసూపి తన్నిశ్చయం బెఱింగి యిట్లనియె

సీ. "జననాథ, నీకార్యమునకు నే విఘ్నంబు
గావింప నోడుదు నేవిధమున;
వినుము నా వాక్యంబు: జను లెల్ల నెఱుఁగ నే
కీర్తి దెప్ప విత్తు నేని యింక
నిల నెల్లవాఁడును విలసితదివ్యాస్త్ర
బలమున సాధింపఁ దలఁచు నన్ను;

మా యందుఁ గపివీరుఁ డాయతమతి విశ్వ
కర్మసూనుఁడు శిల్పకర్మవిదుఁడు

ఆ. నలుఁడు నాఁగ నొకఁడు గలఁడు ; వాఁ డొలసి నా
యందుఁ దరులు గిరులు నొండవైన,
నవి ధరింతు నేను దివిరి; నీ వది సేతు
వుగఁ గడంక నరిగి పగఱ గెలుము." ౬

వ. అని యతని నొడంబఱిచి సముద్రుండు వోయినం, దదుపదిష్ట మార్గంబున నలుండు శతయోజనాయామంబును దశయోజనవిస్తారంబును గా నతిదృఢం బగు సేతుబంధనంబు నిర్మించెను. సాగరోత్తరణం బాచరించి కపిసేనావారంబు త్రికూటంబు నధివసించెను. ౭

—అరణ్యపర్వము, VII.

1 ముక్కాలిబాణముల నలంకృతుఁడైనట్టి. 2 సముద్రము. 3 ఓడలు. 4 చిటికెలో.

37. కర్ణుని దానప్రాభవము.

సీ. వనమున నప్పాండుతనయు లుండఁగ నందు
వరుసఁ బండ్రెండగు వత్సరంబు
కడపట నింద్రుఁడు గడఁగి పాండవహిత
కారియై కర్ణుని కవచకుండ
లములు మాయాప్రయోగమున హరింపంగఁ
దలఁచిన, నాతనితలఁ పెఱింగి
జలజాప్తుఁ డొకనాఁడు చెలియ రాధేయున
కది యెల్ల నెఱిఁగింతు నని తలంచి

ఆ. లోకనుతుఁడు బ్రాహ్మణాకార మొప్పంగ
నతని యున్న కడకు నరుగుదెంచి
యేకతంబ యున్న యాకర్ణునకుఁ దెల్పె ;
నతఁడు సూర్యుఁ దెలిచి యనియె నిట్లు.

ఉ. "భూసురకోటి వేఁడుకొనఁగనుఁ,
బోఁడిమిగాఁ బ్రాణము లైన[1]సీఁగి నా
బాస ; వినేశ, లోకమునఁ
[2]బ్రఖ్యాత మింతయును : నిట్టు గావునన్,
[3]వాసవుఁడెట్టి వన్నెడఁగ
నన్నుఁ బ్రియించెనొ ! నాకు నొక్క [4]ప్రాఁ
తే సురలోకమందిలె, నప
దిం గవచంబును గుండలంబులున్ ?

క. జగముల వెన్నెలు నించిన
పొగడిత గతి వెలుఁగ నీకి, విష్ణురయోదరి నైక
తగవే జన్మప్రతి వీడు
దిగవిడుపంగ నేఁడు నాకుఁ, త్రిభువనదీపా ?

మ. మతిఁ గుంతీసుతపక్షపాతి యగు చక్ర
మాయాస్వరూపంబుతో
జితధైర్యుండు శతక్రతుండు నన్ను భి
క్షింపంగ నేతెంచున
ట్టిలెటు లైనన్, బదీయకీర్తియు చుమీ
డిందుం ; త్రిలోకీసము

న్నత మై యొప్పు మదీయకీర్తి; యిది సూ
    నాపుణ్య మెబ్భంగులన్. ౪

ఆ. కీర్తి విడువఁ జాలఁ; గీర్తితో మెలఁగంగఁ
జావు వచ్చెనేని, జత్తుఁ గాని;
జగములోన నెల్ల [6]'సడికంటెఁ జావు మే'
లనఁగఁ బరఁగుమాట యనఘ, వినవె? ౫

ఉ. 'కీర్తియ యిచ్చుఁ బుణ్యగతిఁ;
    గీర్తియ తల్లియుఁ బోలెఁ బ్రోచు; స
త్కీర్తియ యాయువున్ సిరియుఁ;
    గీర్తివిహీనుఁడ చూ శవంబు; దు
ష్కీర్తను నెల్లచేటులును
    [7]గిట్టి హరించు' ననండె తొల్లి భ
క్తార్తిహరుండు నాఁ బరగు
    నంబుజసూతి జగద్ధితంబుగన్. ౬

సీ. విప్రులు గడు నర్థి వేఁడినఁ గడిమితోఁ
    బొచ్చెంబుసేయక యిచ్చు టొకటి;
బలితంపుఁబగతురఁ బరిమార్చు టొక్కటి;
    దండి యై యనిఁ జచ్చు టొండె నొకటి;
శరణాగతుని నెట్టిశత్రుని నైనను
    గరుణించి చంపక గాచు టొకటి;
భామినీద్విజవృద్ధబాలాతురుల కైన
    యాపదఁ జెచ్చెరఁ బాపు టొకటి;

ఆ. యనఘ, యిట్టి వ్రతంబు లైె చెల్లు నాకు నిం
దొకటి దప్పె నేని వికలకీర్తి
నగుదుఁ గాన, యిత్తు నఖిలభావముల నా
ఖండలునకుఁ గవచకుండలములు." ౭

—అరణ్యపర్వము. VII.

1 ఇచ్చుట. 2 ప్రసిద్ధము. 3 ఇంద్రుఁడు. 4 అధికమా? 5 వ్యర్థమైన. 6 అపకీర్తి. 7 సమీపించి.

38 విక్రమార్కు నౌదార్యము.

సీ. ఉత్తమశ్లోకుఁడౌ నుజ్జయినీరాజు
విక్రమార్కుఁడు దానవీరతిలకుఁ
డశ్వమేధాధికయజ్ఞదీక్షావిధి
నైగ్గాని చేయుచో నాకవిభుఁడు
గరుడగంధర్వయక్షవ్రాతములతోడ
నరుదెంచి తోడ్పడి యాదరింప,
సుకల సందఱఁ జూచి ధరణీశుఁ డందులో
రత్నాకరుం డటు రామి యెఱిఁగి
ఆ యతనిఁ దోడితేర హితుఁ బురోహితు నంపెఁ
బ్రియము గూర్చి మైత్రి నయము మెఱయ:
విప్రవర్యుఁ డపుడు శీఘ్రప్రయాణంబున
దారి నడచి జలధిదరికిఁ జేరె. ౧

మ. అనురాగోక్తిఁ బురోహితుండు నిజరా
జాజ్ఞావిధిన్, "వారిధీ,

నిను నేఁ బిల్చితి; రమ్ము యజ్ఞమునకున్
నీ విప్పు," డంచున్ ఘన
ధ్వనిగాఁ జెప్పినయంత, నర్ణవుఁడు ది
వ్యాంబైనరూపంబునన్
దనరత్నంబులు నాల్గు దెచ్చి యనెఁ బొం
త న్నిల్చి యావిప్రుతో. ౬

వ. "ఓభూసురవర్యా, మీ రీనియజ్ఞశోభనంబునకుఁ గట్నం బుగా నిద్దివ్యరత్నంబు లిమ్ము. కోరినయంత నిది సైన్యసంపాదకం బగు; నిది బహుళధనప్రదం బగు; నిది మృదువస్త్ర రత్నాభరణదాయకంబగు; నిది సుధాన్నప్రతిపాదకం బగు;' నని వేర్వేఱఁ దెలియంజెప్పి యిచ్చి వీడ్కొల్పిన, నవ్విప్రుం డును తన్మహిమాకర్ణనపూర్వకంబుగా నారత్నంబుల రాజున కర్పించెను. విక్రమార్కుం డంత నాభూసురునితో, 3

క. "నీ కిందు వలచినట్టిది
గైకొనుమా;" యన్న నాతఁ డతిసంభ్రముఁడై
"నాకాంతను నాకొడుకును
నాకోడలి నడిగివచ్చి నరపతి, కొనెదన్." ౮

వ. అని యింటికేఁగి యావద్వృత్తాంతము చెప్పి యాలో చించుచు. ౯

సీ. "సైన్యంబు గల్గిన జగమెల్లఁ జేయుదుఁ;
గాన నిది యా;" నని కొడుకు వల్కె-;

తగ ధన మూల మిదం జగ త్తనుమాట
తగు నిది గాన "నని తండ్రి వల్కె;
"నిష్టాన్నములు మిడిం దుష్టిగాం గుడుతుము;
మే లిది గాను;" మని యాలు చెప్పె;
"భూషణాంబరముల భోగార్థ మిది గొంట
మెర వ;"ని కోడలు విన్నవించె;
గీ. నిట్లు వేలువేలు నిచ్చలు దమలోన
జగడమైన, నతండు మగిడివచ్చి
యింటివారికలహ మొుఱింగించి, "వీనిలో
నీవ యొకటి యిమ్ము, దేవ," యనుండు. ౬
క. "ఈనలువుర కం దొక్కటి
యిం నేల ? తలంపుకోలేది నిట మీజగడం
జే నుడిపెద" ననీ యొుడయం
డానాలుగుమాసికములు వాతని కిచ్చెన్" ౭
—సింహాసనద్వాత్రింశతిక. II.

39 నృ గ క థ.

సీ. ఉత్తమబ్రాహ్మణుం డొకనిక నొక్కనాం
డొకగోవు నిచ్చితి; నుల్ల మలర
నతండును గొనిపోయె; నని మేంత కర్థి మా
కదుపులలోపలం గలసి వచ్చె;
గోవులు మఱియును గోపాలకులు దాన
విధికి నై తెచ్చుచో, విధివశమున

వానిలో నదియును వచ్చిన నెఱుఁగక
దానంబు చేసితి; దాని మున్ను
ఆ. గొనినయతఁడు [1]దడవి కని, "యిది నాదుగో"
వనియెఁ; బిదపఁ గొనినయతఁడు పెనఁగి,
"నాకు నృపతి యొసఁగె" [2]నా, నిద్దఱకును వా
దైన, నన్నుఁ గాన నరుగుదెంచి ౧

వ. తమతెఱఁగెఱింగించి, ౨

క. "ఇచ్చినవారల కొనఁగా
వచ్చిన, నడ్డంబు గలదె, వసుధాధిప?" యం
చిచ్చఁ గడు నొచ్చి పలికిరి
వెచ్చనినిట్టూర్పు లడర విప్రు లిరువురున్. ౩

ఉ. దానికి నేను జిత్తమునఁ
దాపము నొందుచు, మున్ను గొన్న య
మ్మానితవిప్రు వేఁడికొని,
"మంచివి గోవులు నీకు నూఱు, వే
యైనను నిచ్చెదన్; విడువ
వయ్య మహీసురవర్య, నెమ్మి న
ద్ధేనువు;" నన్న, నాస్యమున
దీనత దోఁపఁగ నాతఁ డిట్లనున్. ౪

తే. "పాలు గడుఁ బెక్కు; దాని [3]సబాము లెస్స;
పెయ్య కర్మిలి గలదు; మత్ప్రియసుతుండు

పాల కేడ్చినయప్పుడ చన్నట్ట నిచ్చు
నేదిప్రార్థైన ; నట్టిగో వెందుఁ గలదు ? ౫

క. శ్రీవోలె నింటిలో నా
గో వుండఁగఁ జూతుఁగాని, గోటిమొదవులుం
గావు సరి దాని:" కని భూ
దేవుఁడు వోవుటయు నేను దీనత దోఁపన్. ౬

చ. "కనకము ధేనువుల్ మణిని
కాయము లిచ్చెద ; నేమి యైనఁ ద
క్కను మది కిష్ట మైనయది,
గోరుము గోర్కె;" కంచుఁ జేరి త
క్కినధరణీసురవ్యనకుఁ
[4]గీడ్పడి యెమ్మెయి వేఁడికొన్న, "నేఁ
గొన భవదీయరాజ్యమును ;
గుత్సితవృత్తికి నియ్యకొందునే ? ౭

తే. అనియెఁగాని, నామాటఁ గైకొనఁడ యాతఁ ;
డట్టియెడఁ [5]గాలవశగతి నావహిల్లి
*జమునిపంపునఁ [6]గృకలాసజన్మ మొంది
వసుధనీరీతిఁ బడియున్నవాఁడఁ జిరము. ౮

తే. దేవ, నీదగు కారుణ్యదృష్టి యమృత
పూరమునుబోలె నామీఁదఁ బొలయుటయును,
దీనదశ వాసె ; భవదనుజ్ఞానిరూఢి
నేను జనియెద [7]సంచితస్థానమునకు." ౯

వ. అని నృగుండు వాసుదేవునకు సవినయప్రణామం బొనరించి విమానంబున నుత్తమలోకమునకుఁ బోయెను. ౧౦

—శాంతిపర్వము.

1 పరామర్శించి చూచి. 2 అనిపలుకఁగా. 3 స్వభావము. 4 శస్త్ర-నప్రభావముతో. 5 మృతి. 6 ఊసరవెల్లి. 7 ఆశ్రయించుకొన్నవదవికి.

40. పర్వతనారదోపాఖ్యానము.

సీ. నారదుండును వానినర్మిలిచెలియలి
కొడుకు పర్వతుఁడును గూడి వసుధఁ
ద్రిమ్మరువేడుక దివినుండి యొక్కటఁ
జనుదెంచి, తమలోన [1]సమయ మధిక
నిష్ఠమైఁ జేసిరి, "నిజచిత్తవృత్తు లొం
డొరులకుఁ దాఁపక యుండువార ;
మటుగాక దాప, శాపార్హత వాటిల్లఁ
గలయది ;" యని ; యిట్లు కలయఁబలికి
తే. యుచితవర్తనమున నుండి, యొక్కనాఁడు
సృంజయునిఁ గాంచి, యతఁడు సశిష్టభక్తి
నర్చనము చేయఁగను, "భవదాలయమున
ననఘ, పసియింతుమే కొన్నిదివసము ?" లనిరి. ౧

వ. అందులకు నాపృథ్వీపతి ప్రియంబంది సుకుమారి యను నిజ నందనను దత్పరిచర్యార్థంబు నియోగించెను. నారదుండు దానిపైని మనసు చిక్కి కృశింపుచుఁ దనతోడం జెప్ప సిగ్గు పడుచుండుటం గాంచి పర్వతుండు, ౨

ఆ. "రాచకూఁతుమీఁద రాగంబు పుట్టుట
నాకుఁ జెప్పవైతి ; నీకు శాప
మిత్తు ; నమ్మృగాక్షి నీవు చేపట్టిన
యంత వానరాస్యుఁ డగు ;" మనవుడు. 3

వ. నారదుండును "నీకు నాకలోకంబునకుఁ జనుట లేకుండెడు"
మని ప్రతిశాపం బిచ్చెను. అంతఁ బర్వతుం డచ్చోటు వాసి
యథేచ్ఛం జనియె. ౪

శా. శాపప్రాప్తికి నోర్చి తా నడిగె నా
చంద్రాస్య నన్నారదుం ;
డాపృథ్వీపతి యీఁ, బ్రియంబున వివా
హం బయ్యెఁ ; నామాత్రలో
నాపూజ్యర్షియు [2] వానరాననతఁ బో
ల్పాసంగ, నక్కాంత త
ద్రూపప్రాప్తి విరక్త గాక, తగఁ బ్రీ
తిం జేయుచుండెం బతిన్. ౫

*సీ. అటు లొకప్రతి సహింపుచుండఁ నా
రదుఁ డొక్కదివస మరణ్యమునకు
నేదేనికయుం బని కేఁగినయెడ, నాఁడుఁ
బర్వతుం డగపడి భక్తి నెరఁగె ;
నొండొరుశాపంబు లొప్పసంగ నిరువురు
మరలించి రాజమందిరము చేర

నరుగఁగా, నారదు నారాజపుత్త్రిక
పరపూరుషుం డని వ్రాసి చనఁగ
ఆ. నగుచుఁ బర్వతుండు, "నాతి నీపతి యగు
విశ్వసింపు;" మని సవిస్తరముగ
శాపములును [3]మోక్షసంవిధానములుఁ
జెప్పి తేర్చె దానిచిత్తవృత్తి. ౬
వ. ఇట్లు నారదుండును బర్వతుండును బరస్పర ప్రియకారు లై
యుల్లసిల్లిరి. ౭

—శాంతిపర్వము. I.

1 ఒడంబడిక. 2 క్రొంతిమొగములకలుఁగుటచే. 3 శాపవిమోచన ప్రకారములు.

41 అవివేకచెలిమి.

క. కాననమం దొకబహుఫల
సూనక మగు ప్రూర నొక్కసూచీముఖ మ
న్వానరమును దమలోపల
నూనినవెయ్యమున నుండ, నొకనాఁటినిశన్. ౧
క. మి న్నెల్ల నీలమేఘ
చ్ఛన్నం బై యెక్కువాన సాంద్రజలం బై
మున్ను గురిసి, తుద నీఁదయుఁ
సన్నపుఁజినుకులును విపినచరబాధలు గాన్. ౨
వ. ఎడతెగక యున్నసమయంబున హానరంబు చెలి యగు నగ్గి
జిగాఁ దొకనాఁడు. ౩

చ. మిడుఁగుఱుఁబుఱుగ్వెవెన్ను తగు
వృత్తికపాయిన సంటఁ జేసి యొ
క్కెడ నడిలోన నిద్ర నవి
యున్నఁ గ్రొందొవివరేఖ గాఁ,
దడియని కూఁటిలోనఁ బ్రియ
దారను పాసుకు నుంచి, నీతునం
[1]గాడుఁగుడుపాయి యున్న నఘఁ
గ్రొత్తఁ గాగంగొని చాలఁ గుందుచున్. ౪

వ. కూఁటిపాకటికిం జనుదెంచి, యతనితోడ, ౫

క. "వడఁకెదిగద నుష్ణ; వానను
[2]నుసనున లే బగుల్య; రాత్రి యుగముగా కె
న్నఁడు [3]వేకునె? యొవ్విధమున
నుడుగుఁన్ నీబాధ! యెట్టు లూరక నిలుతుఁన్? ౬

క. "ఎడ లేదు నిన్ను నె త్తుకఁ;
గడు సన్నము నాగృహంబు; కపివర, పె కా
డెడి పేమి? యిట్టిపుట్టువు
వడసినపుడె కాదె నాదు పౌరుష మడఁగెన్? ౭

వ. అని తగుమాట లాడి పెద్దయు వగచి మఱియు నప్పుడీ యి
ట్లనియె,— ౮

గీ. "కాల్చఁ జేతఁ జేద కావు; నీయట్టివాఁ
డకట! యుండఁ దగినయాలయంబు ౯

మున్ను చేసికొనినమోసాన, నీపాట్లు
పడఁగవలసె నిప్పుడు నడికిరేయి." ౯

క. అని పక్షి హితము చెప్పిన
విని [4]వెంగలి యైనక్రోఁతి, "ఏఁ డిరవ్వన నా
లును దాను నుండి, నన్నొక
కపినుఁగుంగాఁ దలఁచి గాదె ప్రేలం బోడఁగే? ౧౦

క. "తనయింట దివియ యుండఁగ,
ననుఁ [6]గాయు మనండు; నెగడి నాతోఁ గొఱమా
లిన మాటల విసు వింతయుఁ
గొనకుండఁగ నాఁడె! నిట్టికుటిలుఁడు కలఁడే! ౧౧

చ. "తనకటె యిల్లు గల్గెనటె!
తా దొర, నా కటె యిల్లు లేదు! న
న్నునఁ గడుఁ గ్రొవ్వె నీపులుఁగు;
పుచ్చెద దీనిమదం;" బటంచుఁ బె
ల్లనఁ దరుశాఖ విర్చి కపి
యచ్చటిచేరువ [7]పల్వలోదకం
బునఁ బడ వైచె, నంత వెఱ
పుట్టి ఖగాంగన కూయుచుండఁగన్. ౧౨

వ. అప్పుడు, ౧౩

క. తడిసిన[8]యొఱకలు, నీళ్లం
బడి బెగడినమనసుఁ గలుగుప్రాణేశ్వరి న

య్యెడ నుడివి తెచ్చి దొలుపొందఁగ
యొడకుం గొని తేఁగి మత్తు యుక్సులల నుంచెఁ. ౧౪

—కేయూరబాహు. III.

1 (దనిచ్) పెన్నెలంతెదిరిన. 2 విషుమరి. 3 తెల్లవారుయునా? 4 మూర్ఛనొందైన. 5 లాక్షికగా. 6 చలిగాఁచుకొంద్రువఁడు. 7 నీట్లగల చిన్న పల్లము. 8 తెక్కులు.

42 సత్యభామ యూసు.

[పారిజాతకుసుమమును కృష్ణునకు నారదుఁడు కానుక పెట్టుటయు, నతఁడు దానిని రుక్మిణీదేవికి నొసఁగిచ్చుటయు, దేవముని సత్యభామను చిన్నఁజేసి రుక్మిణిని గొండాడుటయుఁ జెలికత్తె చెప్పఁగా విని, సత్యభామ దుఃఖించుట,—]

శా. "ఏమేమీ [1]కలహాశనుం డచటికై
యేతెంచి యిట్లాడెనా ?
యేమేమేటి ల్చొని గొబ్బ తా వినియెనా
యేమేగోపికావల్లభుం ?
డేమే మాఁదను రుక్మిణీసతియు ? నీ
విం కేటికిం దాఁచెదే !
నీమోమోటలు మాని నీరజముఖీ,
నిక్కం బెఱింగింపవే. ౧

చ. అతులమహానుభావ మని
యవ్విరి దా నొకపెద్ద సేసి య
చ్యుతునకు నిచ్చుకం బోదవ
[2]సూడిద యిచ్చిన నిచ్చెఁ గాక తా

నతఁడు ప్రియంబు గల్గునెడ
కర్పణసేసినఁ జేసెఁ గాక ; యా
[3]ముతకరి వేలుపుం దపసి
మమ్ముఁ దలంపఁగ నేల యిచ్చటన్ ? ౨

క. పలుదెఱఁగుమ్రొల్ల మాటలు
'కలహామె కల్యాణ' మని జగంబుల వెంట
న్నెలఁగెడు మానికి సహజము ;
వల దని వారింప వలదె వల్లభుఁ డతనిన్ ? ౩

క. ముని యేమి సేయు ? రుక్మిణి
గొన నేర మదేమి ? ధూర్తగోపాలుఁడు సే
సినచెయిద మేమి చెప్పుదు ?
మన [4]మెఱయొదె ప్రాణ మైనమగఁ డిట్లయినన్ ? ౪

ఉ. ఇన్ని దినంబులు న్నవతు
లిందఱలోఁ గడు గౌరవంబునన్
గన్నియ, నన్ను వల్లభుఁడు
గన్నులఁ గప్పుకొనంగ నుండి, యా
వన్నెయు వాసియుం దఱఁగి,
వారు ననుం దల లెత్తి చూడఁగా
సన్నలఁ జాయలం బలుక
నైతునె ! ప్రాణము లెంతతీపొకో ! ౫

ఉ. నా మొగమోటకై [5]వలని
నాటకము ల్ఘటియించి, రుక్మిణీ

కామినిమిాంచటం గలుగు
గౌరవమును గృహమును బ్రియుంబుఁ దా
నేమియుఁ గానసీక, యిట
నిన్నెనగంబులు నమ్మఁ జేల్చు; నో
తామరసాక్షి, సొమ్ముగల వా
రిలయోదానవతీసత్యతర్యసయుల్ ! ౬

క. పూసుకొని మెలుగిన్నను
లో నయి విహరించువారి లోన మెలుఁగవో!
యూం సపకాసుపవసుమూసం
దా నెఱుఁగఁడో! భోజకన్య తా నెఱుఁగ దాకో! ౭

క. కలకాల మొక్కగతిఁ, బూ
సలలో దారంబుమాడ్కి, పతిమతిలోనన్
మెలఁగెడుపుష్పలు గలుగుట
దొలుజన్మమునోముఫలము తోయజనేత్రా. ౮

సీ. కలలోన నైన సపత్నుల నైన నామాట
జవదాఁటు వెఱమ నో చంద్రవదన,
పదార్థంబు నాకుమిాఁద బెట్టకయున్న
నొవ్వారి కొసఁగఁడో యింతి బోఁడి,
చెలులు నాతో నైన చెప్పుమనో గాని
పంబు దెల్పఁ గోమలాంగి,
సిచేసి ములు నాతో సమసులను రా
ముగాను జాలఁ బోయిన్న కొంగ,

తే. యరమరలు లేనిహారిమి నసఁగిపెనఁగి
కోరికలు దీఱనికోర్కులఁ గూడిమాడి,
కపట మెఱుఁగనిమమతలఁ గలసిమెలసి
యున్న విభుఁ డిట్లు సేయునే యోలతాంగి ? ౯

క. పతి ప్రాణసదృశబంధువు ;
పతి దైవం ; [7]రేవుగడయుఁ బతి సతులకు ; స
ప్పతియ కడు మేర దప్పిన,
గతి కులకాంతలకు వేఱు గలదే ? సెప్పుమా ! ౧౦

క. ధనమిచ్చి పుచ్చుకొన్నను
మనమున నోర్వంగ వచ్చు ; మగఁ డింతులకున్
జన విచ్చి పుచ్చుకొన్నను
మన వచ్చునె? యింక నేటిమాటలు ? సెప్పుమా.” ౧౧

క. అని వగలఁ బొగులుచు
జని[8]తామర్షమునఁ గోపసదనంబునకున్
జనియె లలితాంగి, [9]హరిచం
దనకోటరమునకు నాగతరుణియుఁ బోలెన్. ౧౨

—పారిజాతాపహరణము. I.

1 నారదుఁడు. 2 కానుక. 3 మాయలమారి దివ్యముని 4 దక్షుఁడా ? 5 ఇచ్చుతోయున్నట్లునటించి. 6 (మురాసురునిసంహరించినవాఁడైన) శ్రీకృష్ణుని. 7 రక్షకము. 8 కోపముచే. 9 మంచిగంధపుఁజెట్టు తొఱ్ఱలోనికి.

౪౩ పారిజాతాపహరణము.

క. హరి యప్పుడు పారిజాతా
పహరణోద్యోగమున నందనారామము ని
ష్ఠురగతిఁ జొచ్చి విరివిగాఁగ
పరివృఢులను నెక్కి సత్యభామయుఁ దానున్. ౧

వ. అంత శ్రీకృష్ణుఁడు రక్షకులను బారిజాతమును బెకల్చి హరింపఁగా నచ్చటి వనపాలు రంతయు సద్దుపడి యిట్లనిరి,— ౨

చ. "తగునె యదుప్రవీర, యిటు
శ్రాత్స్నము ని వారించి, యిటు మఱు
న్నగను హరించి పంచనఁ జ
నఁగా? రాధికాగ్రణి దీని నిచ్చె నం
దున్నగ నిజకాంత; కానసుమ
కోమలమాల్య భయంబు నొందుఁ దే
టిగములు దీనిచెంగట న
టింపను, నిందుల గాని గ్రోలఁగన్." ౩

ఉ. నా విని సత్యభామ వన
నంబున లేనగ వంకురంప, నే
మీ వచియింపఁ బూనుమహ్వాన
యుశ్వాసించి గా సంజ్ఞ మొనర్చి, చ
న్నేత్రివల జాఱుకొంగు సవ
రించుచు, వీడినకొప్పుఁ బల్లటిం

జే వెడ దోఁపుచుం బలికెఁ
[5]జెందొవమాపులు క్రేళ్లఁ దాఁటఁగన్,— ౫

సీ. "వినుఁడు సురేశ్వరువనపాలకులు—వార్ధిఁ
బొడమినయీదివ్యభూరుహమును
[6]కింద్రాణి యెవ్వతె? యింద్రుండు నెవ్వఁడు?
తోడియిందిరను గౌస్తుభము నెవ్వఁ
డధిపుఁడై ధరియించె, నతఁడె చేకొనుఁ గాక,
[7]తెక తేర యిది యేమి యొకరిసొమ్మె?
యిదె నాథుఁ డిభునిచే నీవదాస్వనగంబు
నొడియించుకొని యేఁగుచున్నవాఁడు;
తే. బలుకు లేటికిఁ? దా విరపత్ని యేని
మీశచీదేవి తనదుప్రాణేశుఁ డైన
మఘవు నిటఁ బంపి సత్యభామావిధేయు
వలన మరలంగఁ గొనుటెపో వాసితనము." ౬

క. అనిపలికినగర్వోక్తులు
విని వనపాలకులు చాల విస్మితు లగుచుం
జని చెప్పి రంతయును దా
రనిమిషపతికిం [9]బులోమజాస్వాంతునకున్. ౭

—పారిజాతాపహరణము, ౪ ఆశ్వా.

1 గరుత్మంతునివిపయ. 2 దేవవృక్షమును. 3 ఇంద్రుఁడు. 4 అనుభవయోగ్యమగునట్లుగా. 5 ఎఱ్ఱకలువలవంటి (కోపముచే జేవురించిన) మాపులు ఆవనపాలకులపై మూఁకుచుండఁగా. 6 ఇంద్రునిభార్య—శచీదేవి. 7 బొత్తిగా సంబంధములేనిది. 8 దేవవృక్షము (పారిజాతము). 9 శచీదేవితోఁ గూడుకున్నవానికి.

44 స్వార్థపరుల సుద్దులు.

సీ. 1గాంగేయుఁ డీ క్షితిఁ ²గాంతేయుపూర్వజా
నకు,—వివరించె గృధ్రంబున నొక్క
బాలుని నెత్తుకొని పైన బంధువులు ప్రేతభూ
మికిఁ గొనిపోయి యామేయశోక
వివశాత్ము లై కలవిలింపఁగా, గృధ్ర మొం
క్కటి వచ్చి, "మీర లిక్కడ భయంబు
³నక్క [illegible] నుండఁ దగ ; దిదె ప్రేతకేతుఁ
[illegible], రాక్షసులును ఘాతములుఁ బి
తే. శాచములు వచ్చి చన నెపుడు ; దేచి నచ్చు
జననమరణములొ వింత లె ? నన్ను శిశువు
తోన యందఱుఁ జనుటకుఁ బూని యుండు
వారలే? పొందు పీనుంగు వైచి వేగ. ౧
క. తెగిపోయినవా రేడ్చిన
మగుడుదురే? [illegible], మానుఁడు ; మీరుం
దెగుదురు ⁴దడసిన ;" నావుఁడు,
నగు నట్టిన⁵ కొక్క మనుచు నందఱు భీతిన్, ౨
వ. శవంబు విడిచి పోవం జూచిన, నొక్కనక్క బొక్కలోనుండి
వెడలి వారలతో నిట్లనియె, 3
సీ. "గృధ్రవాక్యముల కేల కడు భీతి బొందితి ;
రక్కటా ! బాలుని నబ్జవదను

నిటు వైచి పోవఁ గాళ్లెట్లాడె? నేఁడు
శోకంబు వోవ నిచ్చోటఁ గొంత
ప్రొద్దంతలో విధి క్రూరుండు గాకున్నఁ
బ్రాణంబు గ్రమ్మఱ రాక గల్గు
నో, యెఱుంగుమ రె? యినుండు నస్తాద్రికిఁ
జేరఁడు ; నెఱకర మీరు నిలువుఁడు ;"
తే. డనిన, వారును మనమున నాస వుట్టి
మగిడివచ్చిన గ్రద్ధ, "యిష్టంబబుద్ధి
రైననక్కమాటలు విన నగునె? వికృత
మయ్యెఁ బీనుంగు ; వచ్చునే యసువు లింక ?. ౪
క. కడు6 బెట్టిదుండు కాలుఁడు
7మిడుక 8మిషుక నపహరించు ; మీ రీయాసల్
విడువుఁడు ; బాలునికి సుగతిఁ
బడయుఁడు దానాదు లైనబహుధర్మములన్." ౫
వ. అని పలికిన, నాగృధ్రంబువచనంబు లాకర్ణించి యజ్జంబుకంబు వారల నుద్దేశించి, ౬
క. "క్రూరంబు గృధ్ర ; మిట్టిక
మారకునిం జూచి జూచి మసలక, పోవన్
మీ రెట్లోర్చెదరో ? క
న్నీ రిటు నసుఁబోటులకును నిలువ కొలిచెదుఁగా. ౭
క. దయమాలి పోవ నేఁటికిఁ ?
ప్రయత్నమునఁ 9బోదువ దైవబలమునఁ మీకుం

బ్రియ మెసఁగఁ బ్రదుకు, బ్రదుకఁ;
డయినను మనకుఁ బోవ రాదె?" యని చెప్పుటయుఁ. ౮

వ. వృద్ధ యిట్లనియె,— ౯

ఆ. "ఏను బుట్టి వేయు నిన్నూఱు నున్నూఱుఁ
గలవు వత్సరములు; గాన నేను
బాలు యౌవనస్థుఁ బ్రాఘుని స్వప్నినిఁ
జచ్చిపోయి మగిడినచ్చువాని." ౧౦

సీ. అనవుడు నెగవెక్కి, యాబిడ్డ వైచి పో
యెడువారలను నడ్డపడుచు నక్క,
"వినుఁడు, రాఘవుఁడు నేన్నవ బ్రదికింపఁడే
మృతుఁ బైనభూసురసుతుని మగుడ?
సృంజయుకొడుకును సచ్చిన, నారదుఁడు ప్రభా
వంబునఁ గ్రమ్మఱ నానిఁ దేడె?
యట్టుల యొకసిద్ధుఁ డగుపుంసు మీయేడ్పు
లాలించి దయ బాలు నసువు లొసఁగ

ఆ. నేని మేలకాదె యిది! యేఁగ పోవలదు;"
రనిన, వారు మగిడి యురుగుదెంచి
శిశుప్రపట్టుఁ జేరి నిల్చిరి
పనవిపనవి; యంత నినుఁడు గ్రుంకె. ౧౧

*ఆ. ప్రొద్దు గ్రుంకులోన గ్రద్దలును మాంసపక్షి
వేళ యైన నక్క వేడ్క మిగిలె

తాన తాన శవము దక్కక తినఁ గోరి
సుద్దు లిటులు పల్కెఁ జోద్యముగను. ౧౭

—శాంతిపర్వము. III.

1 భీష్ముఁడు. 2 ధర్మరాజునకు. 3 వదలి. 4 ఆలస్యముచేసిన. 5 కార్యము. 6 క్రూరుఁడు, కఠినుఁడు. 7 పాలించుచుండఁగా. 8 జీవమును. 9 చేరఁగా.

45 కౌశికుని మోక్షము.

ఉ. ఏమని చెప్పువాఁడ? ధర
ణీశ్వర, యే వరతంతుసంయమి
గ్రామణిశిష్యుఁడన్; జటిల
కౌశికుఁడన్; బహువేదశాస్త్రవి
ద్యామహనీయుఁడన్, బదరి
కాశ్రమవాసుఁడఁ; బుత్త్రి కామిని
గోమలపాణి భానుమతిఁ,
గోల్పడి వచ్చినవాఁడ నక్కటా!

సీ. వినవయ్య, ధరణీశ, విరివి నై [1]కవ్వంపుఁ
గొండ చేరువ నొక్కకోన గలదు;
బెడఁ గైనయక్కోననడుచక్కి మిక్కిలి
భీకరం బగునొక్కబిలము గలదు;
[2]తలఁ కింతయును లేక తద్బిలద్వారంబు
సరణిఁ బో, నొకపట్టణంబు గలదు;
ఘోరతరం బైనయాపురవరమునం
బడిఁ బోవ, నట నొక్కబయలు గలదు;

గీ. పరభయంకర మం దొక్కపురము గలదు ;
తత్పురం బేలు రాక్షసాధముఁ డొకండు ;
ఆత్మతరుణి కూడిగము చేయంగ సతఁడు
పొంచి [5]సవరలఁ బాపలఁ గొంచుఁ బోవు. ౨

సీ. ఒకవేళ సింహ మై యుఱుకుచు బెదరించు ;
నొకవేళ హరిణ మై యొద్ద నిలుచు;
నొకవేళ భూజముల్ పెకలించు [4]ఘోణి యై;
యొకవేళ శలభ మై యుద్భవిల్లు;
నొకవేళ నూని యై యొయ్యనొయ్యన వచ్చు ;
నొకవేళ నగ్గి యై యుఱక వెలుఁగు;
నొకవేళ మేఘ మై యుఱుముచు నేతెంచు
నొకవేళ శైల మై యుండు నడుమ;

గీ. నద్దురాత్మునిమాయ యే మనఁగఁ గలదు ?
జపతపోనిష్ఠ లేమియు జరుగనీక
బదరికాశ్రమసీమతాపసుల నెల్ల
నలఁచి యేఁచుచు, నొక్కనాఁ డదను వేచి. 3

క. నాచిన్ని ముద్దుకూఁతురు,
నాచక్కనితల్లి వీథి నడయాడఁగఁ [6]ద
న్నీచు కొనిపోయె, సాళ్వము
రాచిలుకం గొంచుఁ బోవుక్రమమునఁ దండ్రీ. ౪

క. ఆ[7]సవ యొయ్యన నెటకేగి మ
హాసురవెనువెంటఁ బోవ, నదలించి [8]గత

త్రాసుఁ డయి చేతి[9]కత్తిఁ గొని
వ్రేసెన్ నను నిట్లు రోషవివశుం డగుచున్. ౫

క. ఏడవ యేఁటిది; యెవ్వరు
వేడుక కదలించి రేని వెక్కుచు నేడ్చున్;
జూడ భయంకర యగునా
చేడియ కుడిగంబు లెట్లు చేఁయు ; నృపాలా ? ౬

క. అత్త దయామతిఁ దనకడ
[10]నత్తమిలక నిద్రవోవ దహరహమందున్;
బొత్తున గుడువక తాఁ [11]గడి
యెత్తదు తజ్జనని ; యింక నే మయ్యెనొకో ! ౭

సీ. కడుపార దొండపం డిడి ముద్దు గఱపిన
రాచిల్కకొదమలఁ జూచి చూచి,
పాదులలో నిండఁ బాలోసి పెంచిన
చూతపోతంబులఁ జూచి చూచి,
తోడికన్నెలుఁ దానుఁ గూడియాడి చరించు
సురపొన్న నీడలఁ జూచి చూచి,
బృందావనంబులు పెంచి తిన్నెలమీఁద
సూటిఁ బెట్టిన ముగ్గు చూచి చూచి,
గీ. సంతసంబున దేవపూజలు ఘటించి,
పారికాంక్షులసేవ కై పరమనియతి
లీల నడయాడుచున్న బాలికలఁ జూచి
హృదయవీథిక నెట్లు భరించువాఁడ ? ౮

ఉ. ఇం కిట మాట్ల లేమిటికి ?
నింతకు నాతనయాలలామ మే,
ణాంకనిభాస్య, యెందు నెటు
లార్తిని బొందెనో ? యెంత కుందెనో ?
శంకరసత్కృపారసవ
శంబునఁ గాంచినపుత్త్రి నిచ్చి నా
కింకను మాన్పి, వీరవర
కీర్తిని గాంచఁగదే నృపాగ్రణీ.

—రాజశేఖరచరిత్రము. II.

1 మందరగిరి. 2 భయము. 3 అందమైన. 4 పందియై. 5 మిడుత. 6 ఆనీచుఁడు. 7 జాడ. 8 పోయినభయము కలవాఁడై. 9 కొరడా. 10 శయనింపక. 11 ముద్దు.

46 వి ధి వి లా స ము.

*సీ. సౌవీరనరపతి సకలసద్గుణరాశి
నాత్మజాత సుశీల యనెడిదాని
చెలియలికొడుకు కీఁ దలఁచు ; నాతనిరాణి
దనయన్నసుతున కీఁ దలఁచు ; నిట్టు
లెంతయుఁ దమలోనఁ బంతంబు వహియించి
యొకరిని గనుఁబ్రామి యొక్క రొకరు
తమతమయిచ్చ నుద్వాహంబుఁ బొసరింప
నెంచి, రావింపఁగా నిరువు రటకుఁ

తే. పెండ్లికొమరులు వచ్చి వేర్వేరు విడుదు
లందు నుండిరి ; యుత్తరాశి నభ్రవీథి
నరుగుచున్న త్రిమూర్తుల నజుని నడిగె
భర్గు, "డిం దెవ్వఁ డీకన్య పతి?" యటంచు ౧

చ. అడిగినఁ బద్మజుండు దర
హాసవిలాసముఖారవిందుఁ డై,
"యడిగితి, శర్వ, యిందొకరి
కబ్బద, యావధు; వల్ల[1]పిచ్చుగుం
టడరఁగ దీనిభర్త యగు ;"
నన్న మహాద్భుతచిత్తుఁ డౌచు నా
తఁడు సురవైరితో ననియెఁ
దత్త్వ మెఱుంగఁగఁ గోరి యందులన్. ౨

క. "గొనకొనినిజమో ? కల్లయొ ?
కనుఁగొందము గాని, నీదుగరుడుని చే స
వ్వననిధియవ్వల నీపం
గుని విడిపింపు;" మని చెప్ప ; గోవిందుండున్. ౩

క. పనిచిన, 'మహాప్రసాదం;'
బని [2]తార్క్ష్యుం డప్పుడె వార్ధియవ్వల నొక కా
ననమధ్యంబున వైచె స
తని, వాఁడును నచట నుండి దైన్యం బెసఁగన్, ౪

వ. ఆఁకట నాక్రోశించుచుండె. అది యెఱింగి దామోదరుఁ డతని
యాఁకలి దీర్ప గరుడునిఁ బంప నతం డరిగి పరికించుచు నా

సౌవీరపురంబున రాజసదనాభ్యంతరమున భక్ష్యభోజ్యం
బులుగలబోనకావడి యొకటి గని దాని నాపిచ్చుకుంటు
ప్రోలఁ నిడి, "నీ వీ యశనంబు భక్షింపు;" మని పల్కి
పోయిన నతండు, ౫౪

ఆ. బోనపుటికఁ దెఱవఁ బుష్పాస్త్రుపొదిలోని
మోహనాస్త్ర మనఁగ ముగ్ధ యొకతె
వెడలి వచ్చి వాని మెడను మౌక్తికమాల
వైచి, తలను సేసఁబ్రాలు పోసె. ౫౫

వ. అంతఁ బోవక కాంచనపాత్రమున సరసభోజ్యములఁ దినఁ
బెట్టిన నతఁడు కడుపార భుజించి, యక్కన్య వృత్తాంత
మడిగిన, నది యి ట్లనియెను,—

సీ. "మాతండ్రి సౌవీరమండలాధీశుఁ డా
తనిపేరు ధాత; మాతల్లిపేరు
ధాత్రి; న న్నా రాజు తనతోడఁబుట్టిన
యతివపుత్త్రున కిత్త మనిన, నీక
తనయగ్రజునితనూజున కిత్తు నని పూని
కై సేసి నాచేత సేసఁబ్రాలు
నీముత్తియపుఁబేరు నిచ్చి, 'యీబోనపు
ట్టికఁ జేసి తెఱచుఁ గౌతుక మెలర్ప
ఆ. నెవ్వఁ డతఁడు నీకు హృదయేశుఁ; డతనివ
రింపు;' మని రహస్యరీతి నిట్లు

పనిచె నతనివీడుపట్టుకు; నిది నాప్ర
సంగ;" మనిన నాత్మఁ బొంగి యతఁడు. ౭

వ. *యాదృచ్ఛికప్రాప్తవిపత్సంపదల కచ్చెరువందు చుండె; నంత
నిక్కడ లగ్నవేళ యైన, ౮

క. ముద్దులపెండ్లికొమారిత
యొద్దరిఁ గానంగ రాక, యొల్లను నగఁగా
నిద్దఱు పెండిలికొడుకులు
ప్రొద్దు గలుగ నూరు వెడలి పోయిరి లజ్జన్. ౯

ఉ. అవ్విధ మంతయుం గని ము
రాంతకుఁ, డంబుజగర్భుఁ జూచి, "నీ
వెవ్వరితోడఁ జెప్ప కిటు
లేఁగెద!" రన్నఁ జతుర్ముఖంబులన్
నవ్వుచు, "నో మహాత్మ, నృప
నందన నీభటుఁ జేరె; నింక వా
రెవ్వరివార లై నిలుతు
రిచ్చట? నొచ్చెముగాదె యుండినన్?" ౧౦

మ. అనినన్, "వింటిగదా [5]పినాకి, మనతో
నబ్జాసనుం డప్పు డా
డినమాటల్ నిజ మయ్యె; మెచ్చఁ దగుఁజుం
డీ!" యంచు విష్ణుండు ప
ల్కెన్; "నటే, నాతనిఁ జూడఁ బోద;" మని ప
ల్కెన్ ఫాలనేత్రుండు రం

డనియెం బద్మజుఁ; డట్లు ముప్పురును ను
దృత్ప్రీతి సంధిల్లఁగన్. ౧౧

వ. ఆపథూవరులకుఁ బోడసూపిరి. విష్ణుండు వానికి నున్నత పదంబుతో పదంబు లిచ్చెను. బ్రహ్మ సుశీలకు నైదువతనంబు చాల నిచ్చెను. మహాదేవుండు వారి కైశ్వర్యం బొసంగె. వైనతేయుం డయ్యిరువురను సొపీరనగరంబు చేర్చెను. సుశీల తాఁ బోయివచ్చినతెఱంగు తల్లిదండ్రులకుఁ జెప్పి మగనిం జూప నెల్లరు సంతోషించిరి. ౧౨

—భోజరాజీయము. V.

1 శాఖ్లలేనివాఁడు. 2 గరుత్మంతుఁడు. 3 భోజనము. 4 అలవోకగావచ్చునట్టి. 5 శిఘ్రఁడా.

47 గోవ్యాఘ్ర సంవాదము:

తే. ఒక్కగోరత్న మొక్కనాఁ డేకతంబ
1పొఁతు మేఁయుచునుండ బెబ్బులి యొకండు
దానిఁ గని పొంచి యొడ లెల్లఁ ద్రాఁచి, వాల
మవనిఁ దాటించుచును వ్రేయ నడరుటయును. ౧

క. కలవరము లేక, "యోహో!
నిలు నిలు;" మని 2సురభి యి ట్లనియెఁ జయ్యన న
ప్పులితో, "నాకొకశిచన వీ
వలయు; వివేకించి నాదువాక్యము వినుమా. ౨

చ. మునుమును పుట్టె నాకు నొక
ముద్దులపట్టి; యతండు పుట్టి యే

డెనిమిదినాళ్లపాటి గలఁ;
డింతియు పూరియు మేయ నేరఁ; డేఁ
జని కడుపారఁ జన్ గుడిపి
చయ్యన వచ్చెద; నన్నుఁ బోయిర”
మ్మని [4]సుకృతంబు గట్టుకొన
వన్న, దయాగుణ ముల్లసిల్లఁగన్.” ౩

చ. అనవుడుఁ బుండరీక మప
హాస్యము చేసి, “యిదేమి! గోవ, యి
ట్లనియెదు? నన్నుఁ దేల్పఁజేచి
యాత్మజుఁ డున్నెడ కేఁగి సత్వరం
బునఁ జనుదెంతు నంటి; విది
పోలునె? చెప్పెడువారు చెప్పినన్
వినియెడువారి కించుకవి
వేకము పుట్టదె? యింత యేఁటికిన్?” ౪

ఉ. నావుడు నిట్లనుం గపిల,
“నావచనంబు లనర్థకంబులే?
నీవు వివేకశీలుఁడవు;
నీ కిటు లాడుట యుక్తమే? ననుం
బో విడు మంటి నిన్నాఁడఁగి
పోవుటకే! పదివేలు చెప్పినన్
భూవలయంబులోఁ బలికి
బొంకుటయుం బ్రదుకే తలంపఁగన్!” ౫

క. అని శపథంబులు పలికిన
విని వ్యాఘ్రము, "నీవు ధర్మవిదురాలవు; నీ
[5]కెన యెవ్వరు? ధేనువ, యే
నిను నమ్మితిఁ బోయిరా;" మ్మనినఁ బటుబుద్ధిన్. ౭

చ. పులికిఁ బ్రదక్షిణించి తలఁ
పుం బలుకున్ సత్యశంబు గాఁగ [6]న
స్ఖలితవిలాసయాన మెసఁ
గం, బురి కేఁగెఁ, జతుస్తనంబులుం
బలిసి పొదుంగు[7]వ్రేఁగుపఱ
పంగ, గభీరరవంబుతోడ; వీ
థుల నడయాడుబాలకులు
దోరపుభీతిఁ దొలంగి పాఱఁగన్. ౮

*వ. ఆరవంబు రసాయనమై చెవి సోఁకఁగా 'వత్సంబు' పరువున వచ్చి కడుముద్దులు మురిపంబులు నొప్పుచు గుప్పుగుప్పునఁ దన పాలిపాలు ద్రావెను. అంత విప్రగృహిణి చేతి కలశంబునిండఁ బాలుపిండి, ఆగోవు శైశవక్రీడలఁబచరించు వత్సంబుఁ జూచి, "యితఁడు ఇఁక నెంతచుల్కనై యెట్టి యిడుమలపాలగునో?" అని లోన శోకించి వానికిఁ దగినబుద్ధులు సెప్పి తన వృత్తాంతమంతయు మెల్లన వచించి, నిజాత్మజుశోకదావాగ్నిని దనవచనామృతవృష్టిచేఁ జల్లార్చి, 'ఆడ వయ్యో పులి యేమి మసఁకొనునో? యెటు లాఁకటఁ బొగలుచున్నదో?'

అని వత్సమును వీడ్కొని రయంబున వచ్చుచుండ, నక్కడ నప్పులి యిట్లు వితర్కించెను, ౮

క. "ఈపాటి గలదె పసరమునకు!
ప్రేటులవిం గదిసినపుడె విఱువక, నే న
మ్మాటల బేలుపడితి; మొగ
మోట దరిద్రత్వమునకు నొగిం బొత్తయ్యెన్." ౯

చ అని యుదరాగ్ని చేం బరవ
శాత్మకమై ధృతిదూలి నెమ్మనం
బునం దలపోయుచున్న పులి
ముందటిభూమికిం జేర నప్పు డో
యనంగ మహాద్భుతం బగుర
యంబునం దాం బఱతెంచి ధేను వి
ట్లను, "నిదిప్రొద్దుదాంకం గదు.
నాంకొసి యేక్రియ నుండితో కదే! ౧౦

క. నామన సొక్కటి యయ్యెను;
నీమన సారంగ భుజింపు; నీకే నధిక
ప్రేమమున నమర్పించితి
నామే నిది; పుణ్యగతికి ననుం బుచ్చననా." ౧౧

క. అని గంగడోలు భిగియంగం
దనమెడ యెత్తికొని కపిల దగ్గఱం జనుదెం
చినం జూచి పుండరీకము
వెనువెనుకనె పోవుంగాని విఱువదు దానిన్. ౧౨

ఆ. అట్టి దాని తెఁగువ కద్భుతస్వాంతుఁ డై
పుండరీక, "మేను బుట్టి పెరిఁగి
యింతవాఁడ నైతి; నింత నిష్కపటుల,
నిట్టి ధీరమతుల నెఱుఁగ నేను." ౧౩

వ. అని యాధేనుపుత్రో, "నీసత్యమునకు మెచ్చితి నినుఁ జంపఁ జాల; పొమ్ము. నీపుత్త్రకునితో సుఖముండుము." అని పలికెను. ధేనువు వత్సముఁను జేరి సుఖంబుండె. ౧౪

—భోజరాజీయము. VI.

1 మంచుగలిసినగడ్డి. 2 ఆవు. 3 కోరిక. 4 ప్రశ్నముగట్టుకొనుము. 5 సాటి. 6 తొట్రుపడనివిశ్వాసముతోడి నడక. 7 బరువెక్కఁజేయఁగా. 8 న్యాయము. 9 ప్రేటునకు అందునంతదూరమున.

48 చోరుని సౌజన్యము.

గీ. నందినీనామనగరంబునందుఁ గలఁడు
బంధుకుం డనియెడునొక బ్రాహ్మణుండు;
ధనికుఁ డఁటతొల్లి; [1]యవిలంఘ్యదైవఘటనఁ
బిన్న లై పుత్త్రు లుండఁగఁ బేదవడియె. ౧

వ. దారిద్ర్యంబు దుస్సహం బగుటను, [2]దుఃఖవ్యూహవాహిని యగుగేహినిని, ఆఁకట నకనకలాడుబిడ్డలను జూడ నేరక, లేమి తొలఁగునుపాయంబుఁ గానక, 'పూర్ణధనుండును గుణగరిష్ఠుండును నైన [3]మనసుజన్నుని విప్రులని డాసి, యాతం డొసంగుసర్థంబుతోఁ గృషి చేసి జీవింతుఁగాక;' అని నిశ్చ

యించికొని 4కతిపయదినప్రయాణంబునఁ దదీయనగరంబు
చేరిన, 2

క. విపులుం డగ్రజునకుఁ దగు
సుపచారంబులు 5ప్రమోద ముత్కటముగ ని
ష్కపటభక్తిఁ జలిపి, యాతఁడు
విపన్నుఁ డగు టతనిచేత విని దుఃఖితుఁ డై. 3

*ఉ. తాను గళత్రపుత్త్రసహి
తంబుగ నగ్రజు నర్చ్చసేయుచుఁ
మానితరీతి నుండె; నొక
మాసము పోవుడు నింటి కేఁగఁగా
మానస మైనయన్న 6నొక
మాపు7రసాల నిషక్తపూర్ధపీ
శ్రీనిభృతాంగణంబునకుఁ
జీరి రహస్యము పల్కె నిట్టులన్. 4

క. "కొనిపోవరాదు తెరువునఁ
గనకము; 8తెక్కలి ఘనంబు; కాకున్నను మో
పను రాదు పెద్దహేమం;'
బని యన్నకుఁ దెలియఁ జెప్పి, యకుటిలమతి యై. 5

*క. వెలపొడవుమానికము కర
తలమున నిడి మ్రింగఁజేసి, తానిటు పలికెన్
"మలినాంబరములఁ దాలిచి
వెలలుఁడు నిరుపేదపోల్కి వేకువ వేళన్."

వ. అని చెప్పి యిరువురు శయనస్థానంబుల కరుగుటయు, ౭

క. వారలపలుకులుఁ దద్వ్యా
పారంబులుఁ దెలియ నెఱిఁగి ప్రమదహృదయుఁ డై
చోరుం డొకరుం డచ్చటి
భూరుహమున నుండి వారు పోయినవెనుకన్. ౮

గీ. పయన మై పోవుబ్రాహ్మణుపజ్జఁ దగిలి
సాధువోలె నాతనితోడ సముచితంపు
భాష లాడుచుఁ మణిదోచుపనికి ననువు
తలఁచికొనుఁజోరకుండును దనమనమున, ౯

క. "నడుమ నలవడదు, ముందటి
యడవిం దెగఁజూతు విప్రు;" నని తలఁచుచు న
య్యడవి దరిసి యరుగఁగ న
క్కడఁ [9]దెక్కలికాలు వచ్చి కడురౌద్రమునన్. ౧౦

క. ఇరువురఁ గట్టియుఁ గొట్టియుఁ
బరిభవములు వెట్టఁ జేదపన్నల ఘనుచున్
గరుణముగఁ బలుకఁగాఁ గృప
[10]యొరగినచిత్తముల వారలొండొరుతోడన్. ౧౧

క. "ఈయొడళుల కీకోకలు
వేఱైనను దగవు; కపటవేషము లివి; యీ
మాయలకు మనకు లేదె యు
పాయము? చీరుదము వీరిఁ బట్టి యుదరముల్." ౧౨

వ. అనుచుండ నందులో ముఖ్యు లగువారు, ౧౩

గీ. "ప్రత్తి యొకనికడుపు; ప్రయ్యంగ నందుఁ జోఁ
బసిఁడి లేకయున్నఁ బసని బ్రదికి
యరుగనిత్తి; యుండిన త్తైన నితరుని
ప్రత్తి; యిదిగొ కార్యవృత్తి;" యనుచు, ౧౪

వ. నిశ్చయించి తమయిరువురలో నొకని వధియింప నుద్యుక్తు
లగు సమయంబునఁ, జోరుఁ డాత్మగతంబున, ౧౫

క. "ఏ నేమి తలఁచి వచ్చినఁ
దా నేమి తలంచె నిచట దైవం; బహురా!
తా నొక్కటి తలఁపఁగ విధి
తా నొక్కటి తలఁచు ననుట తథ్యం బయ్యెన్. ౧౬

గీ. ఇతనికడుపు ప్రచ్చి, యిం దిప్డు రత్నంబుఁ
గాంచి రేని, నాదుకడుపు ప్రత్తు;
రరక చంపి పోదు; రూరక విడువరు;
కడుపు ప్రచ్చు టెట్లు గట్టి నాకు. ౧౭

వ. అయినను, ౧౮

క. "తనకడుపు మున్న ప్రచ్చినఁ
గనకము లేకున్న, నతనిఁ గాచెద రెట్లుం
దనుఁ విడువ రింక; బహుచిం
తనములఁ బని యేల? కాచెదం గాకితనిన్." ౧౯

వ. అని కృతనిశ్చయుం డై చోరుండు, ౨౦

క. తనకడుపు మున్న ప్రచ్చం
డనుటయు, నటు చేసి వారలం దేమియుఁ గా

ననివార్రై, "యీతని ప్ర
చ్చిన్నయట్టులకాదె? యేల చెనఁటిగఁ జంపన్?" ౨౧

వ. అనుచు నవ్విప్రు బంధవిముక్తునిం జేసి చను మనుటయు, ౨౨

క. క్రూరులచే విడివడి సుత
దారాదులఁ గలసి యతఁడు ధన్యుం డయ్యెన్;
జోగుఁడు వివేకహీనస
చోరుఁడు నాకమున కరిగి సుఖియై యుండెన్. ౨౩

1 దాటరాని. 2 దుఃఖసమూహమును వహించుచున్నది. 3 తమ్ముని. 4 కొన్నిదివసముల. 5 సంతోషమతిశయింపఁగా. 6 రాత్రివేళ. 7 తీయమామిడిచెట్టు నల్లుకొనియున్న బండిగురివెంద పెంపుచే నిగూఢముగానున్న యింటిలోనికి. 8 దొంగతనము. 9 దొంగలు. 10 నశించిన-లేని అని తాత్పర్యము. 11 నాకడుపు.

పద్యకథామంజరి సమాప్తము.

అనుబంధము—(I) మాదిరి ప్రశ్నలు.

కథ.

5 1. జంబుకమునకుఁ గలిగిన భయకారణ మేమి ? 2. అదెట్లు తొలఁగెను? 3. దానికిఁ గలిగిన యాశయేమి ? అది ఎట్లు వ్యర్థమయ్యెను ? 4. అది ఏమనుకొనెను ?

7 1. ఒంటె ఏమిపనిని కోరుకొనెను ? 2. మదగర్వముచే అది ఏమి చేసెను ? 3. అది ఎట్లు చెడెను ? ఏల చెడెను ?

12 1. బలికి త్రిలోకరాజ్యము ఏనిమిత్తమున వశమయ్యెను ? 2. అతనిరాజ్య ప్రాభవము ఏమయ్యెను ? ఏల ? 3. బలముతోఁ గూడియుండు ధర్మములు ఏవి ?

15 1. రంతిదేవుఁడు ఏల పేదయయ్యెను? 2. అతనియతిథు లెవరు? 3. వారి కెట్లెట్లు అతఁ డాతిథ్యమిచ్చెను ? 4. అతని కెట్లు కైవల్యముసిద్ధించెను?

16 1. లిఖితుఁ డొనర్చిన పాపమేమి ? 2. శంఖుఁడు విధించిన ప్రాయశ్చిత్తమేమి ? 3. పాపికి యమదండన తప్పనుపాయమేమి ? 4. రాజునకు ఎప్పుడు ధర్మవైకల్యపాపము వచ్చును ? 5. ఏటికి 'బాహుద' అని పేరు ఏల కలిగెను ?

19 1. సంతలో బియ్యపువాఁడు ఏమివెల చెప్పెను ? 2. అతని నెల్లరు ఎట్లు గేలిచేసిరి? 3. వైశ్యబాలిక ఎట్లు బియ్యము తీసికొనెను ? 4. కాంచనగుప్తుఁడు దానిని ఏల కోడలిఁజేసికొనెను ?

22 1. జన్మవృక్షంపుఁ గమనీయ ఫలము లేవి ? 2. భేదమేమి ? ఏది ఏల హెచ్చు ? 3. ఆరెండుఫలముల వృత్తాంతము రేఖాంబ మాంచాలకు ఎందుకు వివరించిచెప్పెను? 4. వీరపత్ని ధర్మమేమి ?

32 1. తన్ను విడిచిపుచ్చుమనుటకు హంస నలమహారాజుతోఁ జెప్పిన యుపపత్తు లేవి ? 2. హంస మృతినొందిన దానికుటుంబస్థితి ఎట్లుండును ? 3. నలుఁడు హంసను ఏల విడిచిపెట్టెను ?

33 1. ఆఁడుచిలుక బోయవానిని ఎట్లు మందలించెను? 2. వాఁడేమిచెప్పెను? 3. శుకి బోయవానిని జంపుటకు ఏమియుక్తిచేసెను? 4. "నమ్మిక లివియేటికి?" అనుపద్యములో ఆఁడుచిలుకయంతరార్థ మేమి స్ఫురించుచున్నది?

35 1. జడదారి సిరియాళునితోఁ జెప్పినవాక్యము లేవి? 2. సిరియాళుఁ డేమి బదులుపలికెను? 3. 'వీఁడు చిఱుతొండనంబికంటె నధికుఁడు.' ఎట్లు?

36 1. కపిముఖ్యులుచెప్పిన సముద్రతరణోపాయము లేవి? 2. శ్రీరాముఁడు ఏల అవి కూడదనెను? ఆయన నిశ్చయ మేమి? 3. అందులకు సముద్రుఁ డేమిచెప్పెను? ఏమియుపాయము చెప్పెను?

40 1. పర్వతనారదుల బాంధవ్య మేమి? వారు చేసికొన్న యొడంబడిక ఏమి? 2. నారదుఁ డెట్లది తప్పెను? 3. పరస్పరము వారిరువు రిచ్చుకొనిన శాపము లేవి? అవి ఎట్లు తొలఁగినవి? 4. సుకుమారిపాతివ్రత్యము నిరూపింపుము.

41 1. ఆనాఁటి నిశను వర్ణింపుము. 2. గిజిగాఁడు చీఁకటివాపికొన నేమిచేసినది? 3. అది క్రోఁతితో నేమిచెప్పెను? 4. క్రోఁతికి ఏల కోపము వచ్చెను? అది ఏమితలపోసికొనెను? ఏమిచేసెను?

42 1. సత్యభామ శ్రీకృష్ణునకు ఎట్టిప్రేమ తనయందున్నట్లు ఉగ్గడించెను? 2. ఆమె ఎవరిపైని ఎక్కువ తప్పు తేల్చెను? ఏల?

43 1. శ్రీకృష్ణుఁడు పారిజాతము హరించునెడ నందనవనపాలకు లేమి పల్కిరి? 2. సత్యభామ కృష్ణుని ఏల వారించి, తాను బదులుపల్కినది? 3. ఏమిపల్కినది?

44 1. గృధ్రజంబుకాఖ్యానమును సంవాదరూపమున వ్రాయునది. 2. అవి అట్లుపల్కుటలో గూఢాభిప్రాయ మేమి? 3. నీతి ఏమి?

45 1. జటిలకౌశికుఁ డెవఁడు? 2. అతనికూఁతును రాక్షసుఁ డేల, ఎట్లు హరించెను? 3. రాక్షసుని యునికిపట్టు వర్ణించునది. 4. రాక్షసునిమాయలు వర్ణింపుము. 5. కౌశికపుత్త్రికయొక్క బాల్యస్వభావమును వర్ణింపుము.

46 1. సుశీల తలిదండ్రుల ప్రయత్నము లెవ్వి? 2. బ్రహ్మ సుశీల ఎవనికి భార్య యగు ననెను? 3. దానిని తప్పింప హరిహరులు ఏమిచేసిరి? 4. మతి

బ్రహ్మవాక్యము ఎట్లు నిజమగుట ఘటిల్లెను? 5. పెండ్లికుమారులు వెడలిపోవుటకు కారణ మడుగఁగా విష్ణుతో బ్రహ్మ ఏమిచెప్పెను? 6. త్రిమూర్తులు ఏయేవరము లిచ్చిరి?

47 1. పులి కొట్టరాఁగా ఆవు ఏల కలవరపడలేదు? అది పులితో నేమి చెప్పెను? 2. గోవ్యాఘ్ర భాషణములు సంవాదరూపమున వ్రాయునది. 3. దూడతో ఆవు ఏమిచెప్పెను? 4. పులి ఆవు నేల చంపనొల్లదు? ఏమిపల్కెను?

48 1. బంధువుని పేదతనము వర్ణించునది. 2 తమ్ముని భ్రాతృభక్తిని నిరూపింపుము. 3. నడిరాత్రి ఏల ఎక్కడ తమ్ముడు అన్నతో రహస్యము చెప్పెను? ఏమిచెప్పెను? 4. చోరుఁ డెక్కడనుండి వినెను? విని ఏమి యాలోచించెను? 5. ముందటియడవిలో కలిగినయాపద ఏమి? 6. చోరుఁడు ఏల బ్రాహ్మణుని రక్షింపనెంచెను? ఎట్లు రక్షించెను?

అనుబంధము—(II) లక్ష్యోదాహరణప్రతి.

3 కథ.

ఒకనాఁటిరాత్రి చలి ఎక్కువగనుండెను. అడవిలో కోఁతులు గడగడ వణఁకుచు, ఒక్కచోట గుమిగూడి చలిచే బాధపడుచుండెను. అప్పుడు వానికి మిడుఁగుఱుఁబురువులగుం పొకటి యగపడెను. నిప్పుకణిక లనుకొని, దానితోఁ జలిగాఁచుకొన ఆ కోఁతులు సమకట్టినవి. అది సూచీముఖి యనుపక్షి చూచెను. అవి నిప్పుకణికలు కావని అది ఎఱుఁగును. దానిని కోఁతులకు చెప్పవలెనా వలదా అని ఆపక్షి కొంచెము ఆలోచించి ఎట్టకేలకు ఒక కోఁతిని జూచి మిగుల నాదరముతో ఆవిషయము చెప్పినది. అది వినిపించుకొనలేదు. పిలువనిపేరంటముగా చెవులు చిల్లులుపడ మాటిమాటికి ఆపక్షి అట్లు వాకొనుచుండఁగా, అందొక కోఁతికిఁ గోపమువచ్చెను. అది పండ్లుకొఱుకుచు, "నిన్నెవ రడిగిరి? ఎందుల కీనోటిటీట నీకు?" అని దానిని పట్టుకొని రాతిమీఁదఁ గొట్టి చంపెను. పనికిమాలినవారలకు బోధింపఁబోయిన చేటు వచ్చుననుట నిజము.

శోధనలేశము.

పుట.	పంక్తి.	ఉన్నరూపము.	సవరణ.
1	19	బరఁగు	బరగు
3	11	బండిన	ఁబండిన
7	6	నావుఁడు	నావ్రుడు
8	2	కంఠనరంబులు	కంఠంబు
12	5	తొడఁబడి	తొడిఁబడి
15	2	4నన్ను	నను
16	21	వినఁబడేఁ	వినఁబడే
40	19	బిమ్ము.	విమ్ము
42	23	భూపవరేణ్యా,	ఁబూర్వపుభంగిఁ.
53	4	తిరుహాముం	శ్రీతిరుహాముం
59	21	వండింపుము	దండింపుము
69	19	నెఱుఁగనే	నెఱుఁగ నీ
75	11	అనుఁడు	అనుడు
80	15	ముఖమ	ముఖము
88	10	నాథు	నాదు
91	19	చుట్టుఁజేరి	చుట్టునాసఁజేరి

ఇంకను అర్ధానుస్వార విరామచిహ్నదులైన పొరఁబాటుపడినవి. సవరించు కొనవలెను.

వేదము వేంకటరాయశాస్త్రిగారి గ్రంథములు.

నాటకములు.

ప్రతాపరుద్రీయము (క్రౌనుసైజు)	...	1	8
ఉష ,,	...	1	4
బొబ్బిలియుద్ధనాటకము	...	1	4
శాకుంతలము	...	1	0
విక్రమోర్వశీయము	...	0	12
మాళవికాగ్నిమిత్రము	...	0	12
ఉత్తరరామచరిత్రము	...	1	12
నాగానందము	...	1	0
ప్రియదర్శిక	...	0	8
రత్నావళి (వ్యాఖ్యా పీఠికలతో)	...	1	4

విమర్శలు—ఉపన్యాసములు.

గ్రామ్యభాషాప్రయోగనిబంధనము	...	0	12
విమర్శవినోదము	...	0	12
విసంధివివేకము	...	0	2
తిక్కనవిజయము	...	0	[illegible]
భారతాభారతరూపకమర్యాదలు (భరత x షేక్స్పియరు)	...	0	
ఆంధ్రగ్రంథవిమర్శనప్రకారలేశము	...	0	
గ్రామ్యాదేశనిరసనము	...	0	4
కావ్యాలంకారచూడామణి (పూర్తి)	...	1	4
ఆంధ్రహితోపదేశచంపువు	...	1	4
ఛందస్సు	...	0	3
అలంకారసారసంగ్రహము	...	0	12

Printed at Chandrika Press, Madras.—9-11-45
Publisher's Quota P. I. C. Q. H. No. M. S. 114 B.
2000 Copies.